

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 22, జూలై 2024 16 పేజీలు


## లోతట్టు ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న మంత్రి సీతక్క

# అలర్ట్



*ములుగుజిల్లా, ప్రభాతవార్త:* గత మూడు రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీవర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. గత సంవత్సరం జులై నెలలో కురిసిన అతిభారీ వర్షాల వల్ల జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు

16 పేజీలో

# వరదల వల్ల నిలిచిన రాకపోకలు



## ప్రత్యామ్నాయ మార్గాలు సూచించిన ములుగు డిఎస్పి ఎన్.రవీందర్

*ములుగు క్రైమ్, ప్రభాతవార్త:*

ములుగు జిల్లాలో గడిచిన మూడు రోజులు కుడుతున్న భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న కారణంగా ములుగు సబ్ డివిజన్ పరిధిలో కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీనితో స్పందించిన ములుగు డీఎస్పీ ఎన్.రవీందర్ వాహనదారులకు, ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించారు. ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోగల రాళ్లవాగు బ్రిడ్జి తెగిపోయినందున ఘన్‌పూర్ వెళ్లేవారు అబ్బాపూర్ లేదా వెంకటాపురం మీదుగా వెళ్ళవలసి ఉంటుందని తెలిపారు. బొగ్గుల వాగు మీదుగా జగ్గన్నగూడెం వెళ్లేవారు సర్వాపూర్ నుండి హై లెవెల్ బ్రిడ్జి గుండా అంకన్నగూడెం ద్వారా జగ్గన్నగూడెం వెళ్ళవచ్చని చెప్పారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సబ్ డివిజన్ పరిధిలోని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటకు ఎవరు రావద్దని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, మత్స్యకారులు ఎవరూ కూడా చాపలు వేటకు వెళ్లవద్దని డీఎస్పీ ఎన్.రవీందర్ తెలిపారు.

# ఖరీఫ్ సాగుపై ఆశలు

- నిండుకుంటున్న చెరువులు
- ఆనందంలో రైతులు



8లో..

*నర్సంపేట, ప్రభాతవార్త*

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నర్సంపేట డివిజన్‌లో జలాశయాలు నిండుకోవడంతో ఖరీఫ్ పంట సాగుపై రైతులకు ఆశలు వచ్చాయి. ఈ సంవత్సరం మే 2వ వారంలో భారీ వర్షం కురిసి చెరువుల్లోకి కొంత మేరకు నీరు వచ్చింది. అప్పటి నుంచి సుమారు రెండు నెలలు వర్షాలు స్వల్పంగానే కురుస్తుండటంతో చెరువుల్లోకి నీరు పరిస్థితి నెలకొంది. దీంతో రైతులు కొంత మేరకు ఆందోళన చెందారు. గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు చెరువుల్లోకి నీరు రావడంతో ఖరీఫ్ సాగుపై ఆశలు చిగురించాయి. ఇప్పటి వరకు ఉమ్మడి వరంగల్









# కమ్మేసిన కారు మబ్బులు



- తెలంగాణలో మూడు రోజుల నుండి ముసురు
- చిగురిస్తున్న అన్నదాతల ఆశలు
- పొంగిపొర్లుతున్న వాగులు
- కొన్ని చోట్ల భారీ వర్షాలు
- మరికొన్నిచోట్ల చిరుజల్లులు
- అలర్ట్‌గా ఉండాలని అధికారుల ఆదేశాలు
- మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడి

వివరాలు 9లో..

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:* వరుణుడు కరుణించాడా ఆకాశానికి చిల్లులు పడ్డాయా అన్న చందంగా గత మూడు రోజుల నుండి ఆకాశాన్ని కారు మబ్బులు కమ్మేశాయి. తెలంగాణలో గత మూడు రోజుల నుండి రాష్ట్రష వ్యాప్తంగా పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తుండటం

9 పేజీలో






## అంగరంగ వైభవంగా మహంకాళి బోనాలు

పరకాల, జూలై 21, ప్రభాతవార్త



పరకాల పట్టణంలో మహంకాళి బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన దేవుని జంపయ్య ఇంటి నుంచి శివసత్తుల బోనాలు ఊరేగింపు ప్రారంభమైంది. శివసత్తుల పూనకాలతో బోతు రాజుల విన్యాసాలతో, యువకులు, కేరింతలతో ఘనంగా బోనాలు, ఊరేగింపు జరిగింది. మహంకాళి తల్లిని ఊరువాడన చల్లగా చూడు తల్లి వర్షాలు కురుపించి ప్రజలను సుఖసంతోషాలతో ఉండే విధంగా చూడు తల్లిని కోరుతూ శివసత్తులు తమ బోనాల నైవేద్యాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జంపయ్య మాట్లాడుతూ ప్రతి ఏటా బోనాల ఉత్సహాంగా ఉత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సికింద్రాబాద్ మహాంకాళి బోనాలు నిర్వహించే రోజున పరకాల పట్టణంలో బోనాల ఉత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శివసత్తులు, పట్టణవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వజన్మ సుకృతం

### -కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్

పరకాల, జూలై 21, ప్రభాతవార్త



నవసమాజ నిర్మాణానికి కృషి చేసిన గురువులను పూజించడం పూర్వ జన్మ సుకృతమని మున్సిపల్ ఒకటవ వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ అన్నారు. ఆదివారం గురు పౌర్ణమిని పురస్కరించుకొని సిఎస్ఐ పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కే.జె.థామస్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడుతూ గురువులను దైవంగా పూజించే సాంప్రదాయం మన దేశానిది అని అన్నారు. మన విద్య, వివేకం, విలువ నేర్చి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురువులను వందనాలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో నెలకొన్న అనేక సమస్యలకు సరైతన గురు–శిష్య సంబంధాలు లేకపోవడం కూడా ఒక కారణమని, ఉత్తమమైన గురు–శిషయ సంబంధం ద్వారానే ఉన్నతమైన సమాజం సాకారమౌతుందని తెలిపారు. గురువును ప్రత్యక్ష దైవంగా మన పెద్దలు చెప్పారని, తన దృష్టిలో గురువు దేవుడు మాత్రమే కాదని, జ్ఞానాన్ని ప్రసాదించే గురువు భగవంతునికి మంచిన వారని, అందుకే తల్లిదండ్రుల తర్వాత స్థానాన్ని భగవంతుడి కంటే ముందు గురువుకే ఇచ్చి భారతీయుల గురువను గౌరవించాలని తెలిపారు.

## గొత్తి కోయ కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ

### సేవా దృక్పథాన్ని చాటిన సినీ హీరో సంజోష్

ఏటూర్‌నాగారం, జూలై 21, ప్రభాతవార్త:



మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చింతలమోరిలో 30 గొత్తి కోయ కుటుంబాలకు 5 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు, దోమ తెరలు, బెడ్ షీట్లు, టవల్స్, ప్లేట్లు, టార్చ్‌లైట్లు తదితర వస్తువులను మండలంలోని శంకారాధిపల్లి గ్రామానికి చెందిన సంజోష్ ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 200 మంది గొత్తి కోయ కటుంబాల అన్నదానం చేశారు. సంజోష్ హైదరాబాదులోని చదువులనీ పూర్తి చేసి సినీ ఇండస్ట్రీపై మక్కువతో బేవర్స్ అనే మూవీతో ఆరంగేట్రం చేసి మంచి గుర్తింపు పొంది వరుస సినిమాలతో దూసుకుపోతూ సేవా కార్యక్రమాలు చేయాలనే సంకల్పంతో ముగ్గురు నిరుపేద ప్రతిభగల విద్యార్థులను కూడా చదివిస్తూ ఆయన సేవా గుణాన్ని చాటుకుంటున్నారు. గొత్తి కోయ కుటుంబాలవారు ఒక వాటర్ ప్యూపిఫయర్ కావాలని కోరగా, స్పందించిన సంజోష్ వారం రోజుల్లో అందజేస్తానని ఈ సందర్భంగా వారితో అన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

### లోతట్టు ప్రాంతాల్లో చేరుతున్న వరద నీరు
### పొంగి పొర్లుతున్న వాగులు
### అప్రమత్తం చేస్తున్న అధికారులు

మంగపేట జూలై21, ప్రభాతవార్త

గత 3రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న బారీ వర్షాలకు గోదావరికి వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి చేరుతుంది

ఇదే విధంగా ఉంటే నేడో, రేపో మొదటి ప్రమాధ హెచ్చరిక జారీ చేసే అవకాశాలు ఉన్నాయని సబందిత అధికారులు తెలుపుతున్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న బారీ వర్షాలకు గోదావరిలోకి వరద నీరు వచ్చి చేరుతుండటంతో పరవల్లు తొక్కుతుంది. వాగులు పొంగి పొర్లుతుండటంతో కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. గత 3రోజులుగా రాష్ట్ర



వ్యాప్తంగా కురుస్తున్న బారీ వర్షాలకు మంగపేట మండలంలోని గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి దీనితో మండలంలోని కొన్ని గ్రామాలకు వెళ్ళే రోడ్ల మీదుగా వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీనితో మండలంలోని కొన్ని గ్రామాలకు రాకపోకలు



నిలిచి పోయాయి. మండలంలోని అకినేపల్లి మల్లారం, రాజుపేట, రమణక్కపేట, మల్లూరు, మంగపేట, నర్సింహా సాగర్, శనిగకుంట, కమలాపురం గ్రామాల్లోకి వరద నీరు వచ్చి చేరు తున్నాయి. దీనితో గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీలాధ్ర్ బైరి వీరస్వామి, ఎస్ఐ సూరి, ఎంపీడిఓ క్రిష్ణ ప్రసాద్ ప్రజలను కోరారు. గ్రామ పంచాయతీ అధికారులు గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను గోదావరి వరదను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తం చేస్తున్నారు.



## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మేయర్

పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 21, ప్రభాతవార్త



వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జన్మదినం సంద ర్భంగా గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి ఆదివారం ఎమ్మెల్యేను వారి క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. సుదీర్ఘకాలం రాజ కీయాల్లో ఉంటూ ప్రజాసేవ చేయాలని మేయర్ ఆకాంక్షించారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

### -భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

పరకాల, జులై 21, ప్రభాతవార్త



పరకాల పట్టణంలో గురుపౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పట్టణంలోని శ్రీషిరిడిసాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి వేడు కల సందర్భంగా ఆదివారం ఆషాడ పౌర్ణమి గురుపౌర్ణమి సందర్భంగా దేవాల యాంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారు జామున 5గంటలకు బాబా వారికి కాగడ హారతి అనంతరం అభిషేకం, అలంకరణ, విశేష పూజలు మహామంగళారతి నిర్వహించారు. గురుపౌర్ణమి పురస్కరించుకొని భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరళివచ్చి బాబావారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు చెల్లించు కున్నారు. మధ్యాహ్నా హారతి కోసం భక్తులు పెద్ద ఎత్తున తరళిరావడంతో ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడింది. మధ్యాహ్నా హారతి సమయంలో షిరిడి సాయినాథుడికి మధ్యాహ్నా హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణి చేశారు. మధ్యాహ్నా హారతి సమ యంలో పూజారి కాటూరి రామకృష్ణ చార్యులు షిరిడి సాయినాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు గురుపౌర్ణమిని పురస్కరించుకొని బాబా వారి పాదస్పర్శ దర్శనం అవకాశం కల్పించడంతో భక్తులు పెద్ద ఎత్తున తరళివచ్చి బాబావారి పాద దర్శనం చేసుకొని తరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు పెద్ద సంఖ్యలో తరళివచ్చి షిరిడి సాయినాథుడికి ప్రత్యేక పూజలు చేయించారు. సాయంత్రం బాబా భజన కార్యక్రమాలు నిర్వహించారు.

## గురు పౌర్ణమి సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

గురు పౌర్ణమి దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేసి, ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరుని తరువాత భారతీయ సంస్కృతిలో పూర్వం నుంచి గురువులకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని, గురువు అంటే అజ్ఞానం నుంచి చీకటి పొరలను పారద్రోలి జ్ఞానమనే వెలుతురును అందించే ఒక గొప్ప వ్యక్తి అని, పూర్వ కాలంలో వేదాలను ఏకం చేసి పంచమ వేదంగా మహాభారతాన్ని వినాయకుడి సహాయంతో గ్రంథస్థం చేసి ప్రపంచ మానవాళికి దిశా నిర్దేశం చేసిన వ్యాస మహర్షికి కృతజ్ఞతగా ప్రతి ఏటా జులై 21న ఆషాడ మాస శుద్ధ పంచమిని గురు పూర్ణమి లేదా వ్యాస పూర్ణిమగా జరుపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాటేటి సంజీవ్, మాటేటి శ్రీనివాస్, ఐపిఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి కృష్ణ ప్రియ, నీలయ్య, సాంబమూర్తి, వెంకటేశ్వర్లు, ప్రశాంత్, పాఠశాల ఉపాధ్యాయులు కుమార్, ఆరిఫ్, సునీత, వినయ్ తదితరులున్నారు.



# బురదమయమౌతున్న బస్టాండ్ పట్టించుకోరా?

## ప్రయాణీకులకు ఈ తిప్పలు తప్పవా

*గూడూరు, జూలై 21, ప్రభాతవార్త*





వర్షాలు కురుస్తున్న సమయంలో గూడూరు బస్టాండ్ ప్రాంగణం బురదమయంగా మారుతోంది. దీంతో బురదలోనే ప్రయాణీకులు బస్టాండ్ ప్రాంగణంలోకి వెళ్లి బస్సులు ఎక్కాల్సి వస్తున్నది. గూడూరు పట్టణ నడిబొడ్డున జాతీయ రహదారి పక్కనే ఉన్న బస్టాండ్ గత కొన్నేళ్లుగా నిరాదరణకు గురికాగా ఆర్టీసి వారు గత సంవత్సరమే పునరద్దరణ పనులు చేపట్టారు. ఐదు మాసాల క్రితం దానిని ఉపయోగంలోకి తెచ్చారు. పునరుద్దరణ పనుల్లో భాగంగా బస్టాండ్ భవనానికి మరమ్మతులు చేపట్టి ప్రాంగణాన్ని మొరంతో చదును చేసారు. ప్రాంగణం వర్షాకాలంలో బురదమయం కాకుండా ఉండేవిధంగా అందకు అనుకూలమైన రీతిలో పనులు చేపట్టక పోవడంతో ఇటీవల కురుస్తున్న వర్షాలతో బస్టాండ్ చిత్తడిగా మారిపోయింది. రోడ్డు మీద ఉన్న బస్టాండ్ ఇన్‌గేట్ నుండి బస్సులు నిలిపే ప్రాంతం వరకు ప్రాంగణం బురదగా మారిపోయింది. బస్టాండ్ ప్లాట్‌ఫామ్స్ వద్ద కూడా బురద పేరుకుపోవడంతో ప్రయాణీకులు బస్సులు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు ఇబ్బందులు పడుతున్నారు. బురద కాళ్లతోనే బస్సులోకి వెళ్లి కూర్చుంటున్నారు. బురద కారణంగా మహిళా ప్రయాణీకులు, వృద్దులు మరింత ఇబ్బంది పడుతున్నారు. తొలకరి వర్షం కురసిన సమయంలోనే బురదమయంగా మారుతున్న బస్టాండ్ దుస్థితిని గురించి పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. అప్పటికప్పుడు శాశ్వత ప్రాతిపదికన ప్రాంగణాన్ని నీట్‌గా చేసే పనులు చేపట్టలేకపోయినా కనీసం క్రషర్ డస్ట్, చూరాతోనైనా ప్రాంగణాన్ని చదును చేయిస్తే బాగుండేదని ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని వల్ల వర్షం పడినప్పుడు ప్రాంగణం మరీ బురదలా మారకుండా ఉండేదంటున్నారు. మామూలు వర్షాలకే పరిస్థితి ఇలా ఉంటే భారీ వర్షాలు కురిస్తే ఇంకా ఏ విధంగా ఉంటుందోనని అంటున్నారు. ఇప్పటికైనా ఆర్టీసి అధికారులు గూడూరు బస్టాండ్ ప్రాంగణంలో నెలకొని ఉన్న ఈ పరిస్థితిపై ధృష్టి సారించాలని కోరుతున్నారు. ఇప్పుడు పుడుతున్న వర్షం తగ్గుముఖం పట్టిన తర్వాత క్రషర్ డస్ట్‌తో ప్రాంగణాన్ని చదును చేయించి మరోసారి వర్షం కురిసినపుడు బురదగా మారకుండా చేయాలని కోరుతున్నారు.

గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## పాకాల వాగు ప్రవాహ పరిశీలన

*గూడూరు, జూలై 21, ప్రభాతవార్త*



మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పట్టణ సమీపంలోని పాకాలవాగు ప్రవాహ ఉధృతిని స్థానిక అధికారులు ముందు జాగ్రత్తగా పరిశీలించారు. పాకాల వాగుకు వరదనీరు అందితే అది పట్టణ సమీపంలోని వంతెనపై నుండి పొంగి ప్రవహించే అవకాశం ఉన్నందున ఆదివారం సాయంత్రం తహసిల్దార్ శ్వేత, ఎంపిడిఓ వీరస్వామి, డిటి కోమల వాగు ప్రవాహ ఉధృతిని పరిశీలించారు. వాగు ప్రవాహం పెరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. అదేవిధంగా కేసముద్రం రోడ్డులో గూడూరు–బొల్లెపెల్లి మధ్యలో వడ్డెరగూడెం సమీపంలో ఉన్న లోలెవల్ కాజ్‌వేను కూడా అధికారులు పరిశీలించారు. దీని వరద ఉధృతి ఏమాత్రం పెరిగిన వాహనాల రాకపోకలు నిలిచిపోతాయి. అధికారుల వెంట స్థానిక పంచాయతి కార్యదర్శి భీమానాయక్ ఉన్నారు.

# జలపాతం వద్ద సందర్శకుల తాకిడి

## రక్షణ చర్యలు పరిశీలించిన ఎస్ఐ

*గూడూరు, జూలై 21, ప్రభాతవార్త*



మండలంలోని కొమ్ములవంచ శివారు అటవీ ప్రాంతంలోని భీమునిపాదం జలపాతం వద్దా సందడి కొనసాగింది. సెలవు కావడంతో జలపాతం వద్ద సందర్శకుల తాకిడి పెరిగింది. మూడు రోజులుగా కురుస్తున్న ఓ మోస్తరు వర్షాల నేపథ్యంలో జలపాతం ఉధృతి గతంలో కన్నా కొంత మెరుగ్గా మారింది. ఇంకా బలమైన వరదనీరు దీనికి సంబంధించిన కాలువకు తాకకపోవడంతో జలపాతం నిదానంగానే జాలువారుతోంది. వర్షాకాలంలో సెలవు దినాల్లో సహజంగానే ఇక్కడ సందర్శకులు రద్దీ ఉంటుంది. ఇందులో భాగంగా ఆదివారం కూడా పలు ప్రాంతాల నుండి తరలివచ్చిన సందర్శకులు జలపాతం అందాలను వీక్షించారు. నెక్కొండ మార్కెట్ చైర్మన్ హరీష్‌రెడ్డి, వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డిలు కూడా ఆదివారం జలపాతాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు. ఇదిలా ఉండగా జలపాతం వద్దకు సందర్శకుల తాకిడి పెరిగిందని తెలుసుకున్న గూడూరు ఎస్ఐ నగేష్ తన సిబ్బందితో ఆ ప్రాంతానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని అక్కడ పని చేస్తున్న ఎడిసి వాచర్స్‌ను ఎస్ఐ ఆదేశించారు. అవసరమైతే సందర్శకులను ఎవరిని కూడా జలపాతం నీటిలోకి దిగనీయకుండా తాళ్లు కట్టాలని, జలపాతం అందాలను దూరం నుండే చూసే విధంగా వారికి చెప్పాలని సూచించారు.

# సాయిబాబా గుడిలో గురుపౌర్ణమి వేడుక

*గూడూరు, జూలై 21, ప్రభాతవార్త*



గురుపౌర్ణమిని పురస్కరించుకొని గూడూరులోని శ్రీషిరిడిసాయిబాబా గుడిలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం గురుపౌర్ణమి ఉత్సవాన్ని ఈ గుడిలో జరుపుకోవడం గుడి ఏర్పాటు చేసిన నాటి నుండి ఆనవాయితిగా వస్తున్నది. ఈమేరకు ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో భాగంగా ఆలయ అర్చకులు ఆరోజు ఉదయమే సుప్రభాత సేవతో వేడుకలను ప్రారంభించారు. కాగడ హారతి తర్వాత మధ్యాహ్నం 12 గంటల వరకు భక్తులు బాబా విగ్రహానికి అభిషేకాలు చేసారు. అనంతరం సాయిబాబా విగ్రహానికి ప్రత్యేక అలంకరణ, భక్తులకు విశిష్ట దర్శనం కల్పించి మధ్యాహ్నా హారతి పట్టారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేసారు. ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు ధూప హారతి, రాత్రి 8 గంటలకు శేజాహారతితో గురుపూర్ణిమ ఉత్సవాలను ముగించారు. ఈ వేడుకలో ఏపూరు వెంకట్‌రెడ్డి, దోని యాదగిరి, దొడ్డ శ్రీనివాస్, శ్రీలత, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ అధ్యక్షుడుగా అశోక్

*కేసముద్రం, జూలై 21, ప్రభాతవార్త*



లయన్స్‌క్లబ్ కేసముద్రం యూనిట్ అధ్యక్షుడిగా ఇనుగుర్తి మండలంలోని అయ్యగారిపల్లె గ్రామానికి చెందిన మామిడి అశోక్ ఎన్నికయ్యారు. కాగా ఈ సందర్భంగా ఆయన మిత్రులు, బంధువులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, విద్యా సంస్థల అధినేతలు ఆదివారం ఘనంగా సన్మానించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు కేసముద్రం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అశోక్‌ను పూలబొకేలు, శాలువాలతో సత్కరించారు. కేసముద్రం లయన్స్‌క్లబ్‌లో సభ్యుడుగా చేరిన నాటి నుండి అశోక్ ఆధ్వర్యంలో చేపట్టిన అనేక సేవా కార్యక్రమాల నేపథ్యంలోనే ఆయనను అధ్యక్ష పదవి వరించిందని అభినందించారు. ఈ కార్యక్రమంలో అయ్యగారిపల్లె మాజీ సర్పంచ్ మామిడి శోభన్‌బాబు, మాజీ ఎంపిటిసి మాలోతు చిన్నమంగ్యా, విజ్ఞాన్ హైస్కూల్ కరస్పాండెంట్ గంజి వీరేందర్‌రెడ్డి, కౌండిన్య సంక్షేమ సంఘం అధ్యకక్షుడు కూటికంటి మధుగౌడ్, మలిశెట్టి శ్యామ్, రవి, శోభన్, బొల్లు సంపత్, గుండ్ల వెంకన్న, నవనందుల శ్రీనివాస్, గోల్డ్ రాజు, శ్రీరాం వీరేందర్, మామిడి కిరణ్, గుండ్ల శరత్ పాల్గొన్నారు.

# అయ్యప్ప గురుస్వామికి సన్మానం

*కేసముద్రం, జూలై 21, ప్రభాతవార్త*

గురుపౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయ గురుస్వాముల్లో ఒకరైన శ్రీరాములు గురుస్వామిని ఆయన శిష్యబృందం ఆదివారం ఘనంగా సన్మానించి తమ గురుభక్తిని చాటుకున్నారు. ఈమేరకు గురుస్వామి నివాసగృహానికి వెళ్లిన శిష్యులు ఆయనకు పూలమాలలు సమర్పించి శాలువాలతో సన్మానించారు. గురుపౌర్ణమి రోజు ప్రతి ఒక్కరు తమ గురువులను సన్మానించి వారి ఆశీర్వాదం పొందడం గొప్ప విషయమని ఆయన శిష్యులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. తమకు ఆ అవకాశం లభించడం అధృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంబాల భాస్కర్, లింగాల రమేష్, జినకల నాగేశ్వర్‌రావు, కంచు సురేందర్ పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

*కేసముద్రం రూరల్, జూలై 21, ప్రభాతవార్త*

మండలంలోని కల్వాల గ్రామానికి చెందిన చెక్కల కట్టయ్య, ఐలయ్యల మాతృమూర్తి పుల్లమ్మ ఇటీవల మరణించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయంగా రూ.8వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం, మండల ఉపాధ్యక్షుడు ఎడునూరి శ్రీనివాస్, కూన మల్లేశం, కోశాధికారి ఎం.డి పాషా తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు జిల్లాలోని నదులు, చెరువులు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. రోడ్లపైకి నీరు చేరే ప్రాంతాల్లో రవాణా నియంత్రణ చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని జలాశయాలు నీటి మట్టానికి చేరుకున్నాయ, వీక్షణకు ప్రజలకు అనుమతి లేదని, నియంత్రణ చేయాలన్నారు. పరిస్థితి సాధారణ స్థితికి వచ్చేవరకు ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావొద్దని, జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. అన్ని శాఖలు, పోలీసుశాఖ ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో సేవలందించేందుకు కలెక్టరేట్ నందు 24 గంటలు పనిచేయు




విధంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము నంబర్లు 9030632608, 18004251123లకు ఫోన్ చేయాలని ఆయన సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ప్రజలు ఉండొద్దని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని ఆయన తెలిపారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-సెక్టోరియల్ అధికారిని శైలజ**

చిట్యాల జూలై 21, ప్రభాతవార్త




సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థినీలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా సెక్టోరియల్ అధికారిని శైలజ అన్నారు. మండల కేంద్రములోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలను ఆమె ఆకస్మికంగా ఆదివారం తనిఖీ చేపట్టారు. తరగతి గదులను సందర్శించి అసాంతం కలియతిరిగారు. భోజనశాలను సందర్శించి నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థినీలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, ఆరోగ్య సూత్రాలు పాటించ ాలని కోరారు. విద్యార్థినిలకు మెనూ ప్రకారం భోజనాన్ని అందిం చాలని ఆదేశించారు. ఆమె వెంట జిల్లా టెక్నికల్ పర్సన్ మహీంద్రా రెడ్డి, పాఠశ ాల స్పెషల్ ఆఫీసర్ సుమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి

**-అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటన చేయాలన్న టియూఎఫ్ ఫోరం నాయకులు**

మల్హర్‌రావు, జూలై 21, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్లలో ఆదివారం టియుఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమల శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలోజు సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యమ కారులను ప్రభుత్వం గుర్తించి వెంటనే ప్రతి ఉద్యమ కారునికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమ కారులను తీవ్రంగా మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫేస్టోలో ఇచ్చిన హామీ మేరకు 250 గజాల ఇంటి స్థలం , ఫించన్, బస్సు,ట్రైన్ , హెల్త్ కార్డులు ఇచ్చి జార్ఖండ్ తరహాలో ఉద్యమకారులను ఆదుకోవాలని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు క్యాబినేట్ మంత్రి వర్గం ఉద్యమ కారుల అంశంపై ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటన చేసి ఆదుకోవలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోయిని రాజయ్య యాదవ్, మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి బూడిద సతీష్, ఉపాధ్యక్షులు చొప్పరి రాజు, మహిళా అధ్యక్షురాలు బండారి యశోద, టియూఎఫ్ స్టేట్ మెంబర్ దుబాసి పార్వతక్క, జిల్లా అధ్యక్షురాలు గడ్డం సమ్మక్క, జునగిరి పద్మ, మీనగు నాగయ్య, కోట చంద్రమౌళి, ఆవిర్నేని పురుషోత్తం రావు, షేక్ చాంద్ పాషా, బండారి శంకరయ్య , ఆకుల రాజేశం, షేక్ చాంద్ పాషా, కోట నవీన్, ఊట్నూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏక కాలంలో రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకి పాలాభిషేకం

కాటారం, జూలై 21, ప్రభాతవార్త

కాటారం మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో ఆదివారం ఏక కాలంలో రుణ మాఫీ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఫోటోలకు మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు అందరు కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాటారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్యలు మాట్లాడుతూ...అసెంబ్లీ ఎలక్షన్స్ ముందు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబు రూపొందించినా రెండు లక్షల రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అతికొద్ది కాలంలోనే నిర్ణయం తీసుకోవడం భారత దేశ చరిత్రలో సాహసోపేతమైన నిర్ణయం అని, రాష్ట్ర రైతన్నలు ఆర్థికంగా ఎదగడానికి ఈ రుణమాఫీ ఉపయోగపడుతుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహాలక్ష్మి పథకం, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల గృహానికి ఉచిత విద్యుత్, ఏక కాలంలో రెండు లక్షల రుణ మాఫీ ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు మంత్రి వర్గ సభ్యులకు రైతుల పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. రుణమాఫీ పక్రియ పూర్తి ఐనా వెంటనే రైతులు మళ్ళీ కొత్త రుణాలు తీసుకొని వ్యవసాయ అవసరాలకు వాడుకోవాలని రైతులకు సూచన చేశారు. రాబోయే కాలంలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2500 స్కీమ్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. రుణమాఫీ చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఒకరికి ఒకరు స్వీట్స్ తీనిపించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ రైతు అనుబంధం సంఘాలు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతు భీమా 2024-25కు దరఖాస్తులు ఆహ్వానం

**-మండల వ్యవసాయ అధికారి కల్వల సతీష్**

మహాముత్తారం, జూలై 21, ప్రభాతవార్త

రైతు భీమా 2024-25 సంవత్సరానికి రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని మహాముత్తారం మండల వ్యవసాయ అధికారి కల్వల సతీష్ అన్నారు. గతంలో రైతు భీమా చేసుకున్న రైతులు ఏదైనా మార్పులు చేసుకోవాలంటే జులై 30 తేది వరకు అవకాశం ఉందన్నారు. గతంలో పట్టపాస్ పుస్తకాలు నుంచి ఇంకా భీమా తీసుకోకుండా ఉన్నవారు, కొత్తగా రెవెన్యూ పట్టా పుస్తకం, పోడు పట్టా పుస్తకం వచ్చిన వారు అందరూ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఆగస్టు-5 వరకు ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పట్టాదారు కచ్చితంగా వచ్చి రైతు నామినేషన్ ఫారం, ఆధార్, పట్టపాస్ పుస్తకం, నామిని ఆధార్ ఒరిజినల్, జిరాక్స్‌లతో ఏఈఓ లను నేరుగా కలిసి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## గురు పౌర్ణమి వేడుకలు

కాళేశ్వరం, జూలై 21, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానం యొక్క అనుబంధ ఆలయమైన ఎ దత్తాత్రేయ స్వామి ఆలయంలో ఆదివారం నాడు గురు పౌర్ణమి సందర్భంగా దత్తాత్రేయ స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు అర్చకులు నిర్వహించారు. కార్యక్రమంలో కాళేశ్వరం గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## సాయినామస్మరణతో మార్మోగిన ఎడ్లపల్లి బాబా ఆలయం

**-ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు**

మల్హర్‌రావు, జూలై 21, ప్రభాతవార్త



మండలంలోని ఎడ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల షిర్డీ సాయిబాబా ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనం గా నిర్వహించారు. గురుపౌర్ణమి వేడుకల సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాయిబాబా మందిరాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. షిర్డీ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన పూలతో బాబాను ముస్తాబు చేశారు. ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ ప్రాంగణంలో దత్తాత్రేయ, విఘ్నేశ్వర, సరస్వతి దేవతలకు విశేష పూజలు చేసి గురుపూజోత్సవం నిర్వహించారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తిని అత్యంత భక్తిశ్రద్ధలతో పురవీధుల్లో ఊరేగించారు. భారీ వర్షాల్లోనూ సాయిబాబా ఆలయ ప్రాంగణమంతా సాయినామస్మరణతో మార్మోగింది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**-అందుబాటులో లేని వైద్యులు, సిబ్బంది**

**-చర్యలకు డిఎమ్ అండ్ హెచ్‌ఓకు ఆదేశం**

మల్హర్‌రావు, జూలై 21, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం జిల్లా అదనపు కలెక్టర్ కే. వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు మరియు సిబ్బంది అందుబాటులో లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన అదనపు కలెక్టర్ వెంటనే జిల్లా వైద్యాధికారిని



ఫోన్ ద్వారా సంప్రదించి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని స్థాయిల సిబ్బందిని మరియు వైద్యాధికారులను అందుబాటులో ఉంచాలని, వైద్య పరంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఇట్టి విషయంపై డిఎమ్ అండ్ హెచ్‌ఓ మధుసూ దన్‌ను సంప్రదించగా గైర్ హాజరైన సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని మరియు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మరియు విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అదనపు కలెక్టర్ వెంట మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్యాంసుందర్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

## వీరభద్రుని సన్నిధిలో శాకంబరి అలంకరణ

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్రుని దేవాలయంలో ఆషాడ గురు పౌర్ణమి అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆషాడ గురు పౌర్ణమి సందర్భంగా అర్చకులు భద్రకాళి అమ్మవారికి శాఖంబరి అలంకరణతో కుంకుమార్చన హారతి మంత్రపుష్పం నిర్వహించారు. ప్రధాన ముఖ్య అర్చకులు, సిబ్బంది తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాయినికి శుభాకాంక్షలు తెలిపిన పార్ట్‌టైం అధ్యాపకులు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 21 ప్రభాతవార్త :



వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదివారం కేయూ పార్ట్‌టైం అధ్యాపకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు వై.రాంబాబు, జనరల్‌సెక్రటరీ డి.నరేందర్‌నాయక్, దేవోజీనాయక్, తిరునారి శేషు, ఎర్రబొజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

-ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు..:

కేయూ మొదటి గేటు ముందు యూత్‌కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్వాల కార్తిక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కార్తిక్ ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమ వినయకుమార్, అరుణ్‌రెడ్డి, కూతటి సేవాగ్, సౌరం రాహుల్, వర్దన్ రవినాయక్, పార్టీసీనియర్‌న ఆయకులు తీగల ప్రేమ్‌కుమార్, డా.సురాసి కృష్ణ, మార్త వరుణ్‌బాబు, కురుముల సాయిరాం, పవన్‌కుమారన, శివకుమారన, నెమలి నితిన్, అరున్ కుమార్, మహేష్, మనితేజ, నితిన్, వర్షిత్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేకపూజలు

రాయపర్తి, జూలై 21 ప్రభాతవార్త :



రాయపర్తి మండలం మైలారం గ్రామంలోని శిరిగడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం శ్రీషిరిడి సాయిబాబాకు కాకాడ హారతి, సుప్రబాతం, అభిషేకం, సత్యవ్రతములు, మధ్యాహ్న హారతితోపాటు సాయిబాబా వారిని సాయంత్రం గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సాయిసేవక్ కె.లక్ష్మీ, సిహెచ్.వేణుకుమార్, ఉప్పుగళ్ల శ్రీనివాస్, ఎలమంచ శ్రీనివాస్‌రెడినడ, బొమ్మినేని బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమారస్వామి, సంది వంశీధర్‌రెడ్డి, పరుపాటి రవీందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, సంది బుచ్చిరెడ్డి, ఉప్పుగల కృష్ణమూర్తి, సాయిభక్తులు పాల్గొన్నారు.

## ఖాళీ ప్లాట్లు... ప్రజల ప్లాట్లు

పరకాల- ప్రభాతవార్త:



పరకాల మున్సిపల్ పరిధిలోని ఖాళీ ప్లాట్ల వలన స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత ఖాళీ ప్లాట్లలో వర్షపు నీరు నిలవడం, ముల్ల చెట్లు ఏపుగా పెరగడం మూలంగా పాములు, తేల్లు దోమలకు ఆవాసాలుగా మారియి. అసలే వర్షాకాలం కావడంతో సంబంధిత కాలనీ ప్రజలు, అంటు వ్యాదులు వస్తాయన్న భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ పరిసరాలలో గల గృహాలకు నిద్ర లేకుండా చేయడానికి ఖాళీ ప్లాట్లు కారణం అని స్థానికులు పేర్కొంటున్నారు. ఒకవైపు అందమైన భవనాలు నిర్మించుకుంటూ మరోవైపు ఖాళీగా ఉన్న ప్లాట్లలలో వర్షపు నీరు, చెత్తాచెదారంతో దుర్వాసన వెదజల్లడంతో ఇబ్బందుల పాలవుతున్నారు. సంబంధిత ఇంటి యజమానులు కానీ మున్సిపల్ అధికారులు గానీ ఈ విషయంలో శ్రద్ద వహించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పాలకమండలి సభ్యులు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 21 ప్రభాతవార్త :



వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజుగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యేను కలిసి శాలువా బోకేతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆత్మీయతకు మారుపేరుగా నిలుస్తు ప్రజాసేవకు స్ఫూర్తి నిస్తున్న రాజేందర్‌రెడ్డి మరింత రాజకీయంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పోరేటర్ ఎమాన్, తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం కేయూ అధ్యక్షులు డా.విజయ్‌కుమార్, ఆటోయూనియన్ గౌరవ అధ్యక్షులు చిర్ర రమేష్‌గౌడ్, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం కేయూ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజ్‌పటేల్, గోపా జిల్లా కార్యదర్శి ప్రభాకర్ గౌడ్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## నాయినికి పుట్టిన రోజులు శుభాకాంక్షలు తెలిపిన టిఎస్‌జీవోస్ నాయకులు

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:



హనుమకొండ జిల్లా టిఎస్‌జివోస్ యూని యన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్న తనకు ఉద్యోగులు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నారని వారికి ఎలాంటి సమస్యవున్నా తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారం కొరకు కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘం నేతలు శ్యామ్‌సుందర్, కత్తి రమేష్, లక్ష్మిప్రసాద్, జిల్లా నేతలు, సలీం, చీకటి శ్రీనివాస్, రాజీవ్‌రెడ్డి, ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టుప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ఆదివారం వరంగల్ నగరంలోని ఫాదర్‌కొలంబో, ఎన్ఎస్‌నగర్, బొందివాగు, సంతోష్‌మాతగుడి, బ్యాక్‌సైడ్ పోతననగర్, దేశాయిపేట, చిన్నవడ్డెపల్లి చెరువు,ప్రాంతాలను పరిశీలించి నిత్యం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్, అధికారులను ఆదేశించారు.

## ఎడతెరిపి లేని వర్షపు నీటితో జలమయమైన హన్మకొండ బస్టాండ్

ప్రభాతవార్త- బాలసముద్రం:



గత మూడు రోజులుగా ఎడతెరిఎ లేకుండా పడుతున్న వర్షాలతో ఆర్టీసి హనుమకొడ బస్టాండ్ జలమయ మైంది. బస్టాండ్లో వర్షం మొత్తం నిలవడంతో బస్సుల రాకపోకలకు ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అంతరాయం జరిగింది. మరి రెండు రోజులు ఇదేవిధంగా వర్షం కురిస్తే బస్టాండ్‌కు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉంది. మరో పక్క హన్మకొండ బస్టాండు చాలా భాగం శిథిలమైపోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రయాణికులలో భయాందోళన నెలకొన్నది. తక్షణమే నూతన బస్టాండ్ పనులు అతి త్వరలో ప్రారంభిస్తే మంచిదని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ అని చెప్పి రైతులతో మిత్తి కట్టించడం కరక్ట్ కాదు

**-సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల సిపిఐ కార్యదర్శి ఉట్కూరు రాములు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కేవలం రూ.లక్ష వరకు రుణమాఫీ చేసి చేతులు దులుపుకోవడం కాదని అదేవిధంగా బ్యాంకర్లు రైతుల వద్ద నుండి వడ్డీలు వసూలు చేయడం సరికాదని విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాములుతో పాటు నిమ్మల మనోహర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్ఐ గోదారి రాజ్‌కుమార్**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో స్థానిక పోలీసు అధికారి గోదారి రాజ్ కుమార్ వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువుల నిండి వాగులు, వంకలు పొరలే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షానికి తడిసి ఉన్న కరెంటు స్థంబాలు దండలకు వేసుకున్న వైర్లను ముట్టుకోకూడదని, ప్రయాణించే రోడ్లపై వరదలు పోతుంటే వాటిని దాటడానికి ప్రయత్నించకూడదని, పశువుల కాపరులు, మత్స్యకారులు, రైతులు, కూలీలు, కర్షకులు అప్రమత్తంగా ఉండాలని, శిధిలా వ్యవస్థలో ఉన్న ఇంట్లో ఉండకూడదని, వర్షా ప్రభావం ఉన్నంతసేపు అనువైన చోట ఉండాలని అధికారులు మీడియాకు వివరించారు. ఆపద తక్షణ సహాయం కోసం తహసిల్దార్ 9652402601, ఎస్సై 8712685130, ఎలక్ట్రికల్ ఏఈ 9440811460 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## రాబోయే బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్‌లకు నిధులు కేటాయించాలి

**-ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బొంకూరి రాజు**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్‌లో లబ్ధిదారుల ఎంపిక పూర్తయి మూడు సంవత్స రాలు కావస్తుందని ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బొంకూరి రాజు అన్నారు. వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం సబ్సిడీ మంజూరు చేయక పేదలను నిరాశకు గురిచేసిందనీ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి పేద వర్గాలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న వార్షిక బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్‌లకు నిధులు కేటాయించి, సబ్సిడీ రుణాలు అందించి పేదల ఆర్థిక అభివృద్ధికి చేయూత అందించాలన్నారు. బ్యాంకు లింకేజీ వలన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, కార్పొరేషన్ నుండి నేరుగా యూనిట్ గ్రౌండింగ్ అయ్యేలా చూడాలన్నారు. దళితుల అభివృద్ధికి ప్రత్యేక నిధిని కేటాయించి ప్రతి లబ్ధిదారునికి అందేలా రపత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయాలన్నారు. ్రపభుత్వ విద్య వైద్యానికి బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చి పేద వర్గాల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని ధర్మ సమాజ్ పార్టీ కన్వీనర్ బొంకూరి రాజు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# బండారుపల్లిలో తెగిపోయిన రాళ్ల వాగు బైపాస్ రోడ్డు



**ఆలస్యంగా పనులు ప్రారంభించిన కాంట్రాక్టరు**
**బ్రిడ్జి తెగిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు**
**ప్రజల సౌకర్యం కోసం మరమ్మతులు చేపట్టాలి**
**ఎన్‌హెచ్‌ఆర్‌సీ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య**

*ములుగు, జూలై 21, ప్రభాతవార్త :* గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వచ్చిన వరదతో ములుగు జిల్లా బండారుపల్లి సమీపంలోని ప్రధాన రహదారిపైన ఉన్న రాళ్ల వాగు బైపాస్ రోడ్డు తెగిపోయింది. దీనితో ములుగు, వెంకటాపూర్, గణపురం మండలాలకు చెందిన పలు గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. రాళ్ల వాగు బ్రిడ్జి తెగిపోయినందున బస్సులతో పాటు వివిధ రకాల వాహనాల రాకపోకలు బంద్ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. వీలైనంత త్వరలో బైపాస్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య అధికారులను కోరారు. ములుగు నుండి వెంకటాపూర్ మండలం మీదుగా గణపురం మండలానికి వెళ్లే ప్రధాన రహదారితో ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండేది, అయితే ములుగు మండలం బండారుపల్లి సమీపంలో రామప్ప చెరువులోకి వచ్చే వరద నీటి రాళ్లవాగు బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుంది. దీనితో సంబంధిత అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపగా సుమారు రూ. 2 కోట్లు నిధులు మంజూరు కాగా టెండర్ సైతం పూర్తయింది. గత ఏడాది కాలంగా ఈ బ్రిడ్జి నిర్మాణం చేయాలని ఈ ప్రాంత వాసులు పలుసార్లు జిల్లా అధికార యంత్రాంగాన్ని కోరినా పనులు చేపట్టడంలో సదరు కాంట్రాక్టరు అలసత్వం ప్రదర్శించారు. అయితే టెండరు దక్కించుకున్న కాంట్రాక్టరు పనులు చేయడంలో అలసత్వం ప్రదర్శించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొవద్దనే ఆలోచనతో ఆర్ అండ్ బి అధికారుల ప్రత్యామ్నాయంగా మరో కాంట్రాక్టరుకు అగ్రిమెంట్ చేసి పనులు త్వరగా పూర్తి చేయాలని సంకల్పించారు. ఈ నేపథ్యంలో తీరా వర్షాకాలం ప్రారంభానికి ముందు సదరు కాంట్రాక్టరు పనులు ప్రారంభించారు. పాత బ్రిడ్జిని పూర్తిగా తొలగించి వాహనాలు పోయేందుకు మట్టితో బైపాస్ రోడ్డు వేశారు. గత మూడు రోజుల నుండి ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు వచ్చిన వరద కారణంగా బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన బైపాస్ రోడ్డు తెగిపోయింది. వాహనాలు పోలేని పరిస్థితితో పాటు కనీసం ప్రజలు వెళ్లలేక అవస్థలు పడుతున్నారు. ఈ రహదారి గుండా వెంకటాపూర్ మండలంలోని పాపయ్యపల్లె, సింగరకుంట పల్లె, కేశవాపూర్, చాతరాజు పల్లె, జూబ్లీనగర్, రాజేశ్వరావు పల్లె, బుద్ధారం, వెల్తుర్లపల్లి గ్రామాలతో పాటు గణపురం మండల కేంద్రానికి వెళ్తుంది. రాళ్ల వాగు బైపాస్ రోడ్డు తెగిపోవడంతో మూడు మండలాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్, కేశావాపూర్, పాపయ్యపల్లె, సింగరకుంట పల్లె, చాతరాజు పల్లె తదితర గ్రామాల ప్రజలు అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రికి వెళ్లాలన్నా, ఆఫీసు పనుల మీద ములుగు, వెంకటాపూర్ లకు వెళ్లాలన్నా సుమారు 20 కిలోమీటర్ల దూరం అదనంగా ప్రయాణించి వెళ్లాల్సి వస్తుంది. అయినప్పటికీ ఇప్పుడు ఉన్న పరిస్థితిలో ఆయా గ్రామాల ప్రజలు ములుగు, వెంకటాపూర్ లకు వెళ్లలేని దుస్థితి నెలకొంది. నర్సాపూర్, కేశవాపూర్, పాపయ్యపల్లె, సింగరకుంట పల్లె, చాతరాజు పల్లె తదితర గ్రామాల నుండి ములుగు వెళ్లే పాఠశాల, కళాశాల విద్యార్థులు వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

**వీలైనంత త్వరలో ప్రజలకు సౌకర్యం కల్పిస్తాం**
**ఆర్ అండ్ బి ఏఈ రాకేష్**

రాళ్లవాగు బ్రిడ్జి బైపాస్ రోడ్డు తెగిపోవడం దురదృష్టకరమని, వీలైనంత త్వరలో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా తగిన ఏర్పాట్లు చేస్తామని ఆర్ అండ్ బి ఏఈ రాకేశ్ తెలిపారు. రాళ్లవాగు బైపాస్ రోడ్డు తెగిపోయిన విషయంపై ఆయనను ప్రభాతవార్త సంప్రదించగా ఏఈ మాట్లాడుతూ టెండరు దక్కించుకున్న కాంట్రాక్టరు పనులు చేయకపోవడంతో మరో కాంట్రాక్టరుకు పనులు అప్పగించామని పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు త్వరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టరును ఆదేశించగా పనులు ప్రారంభించారని, ఇంతలోనే ముందస్తు వర్షాలు రావడం, బైపాస్ రోడ్డుపై నుండి భారీ లారీలు, టిప్పర్లు వెళ్లడంతో రోడ్డు కుంగి వరదకు తెగిపోయిందని తెలిపారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్**
**ములుగు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శంకర్**
**ములుగు, వెంకటాపూర్ ఎస్.ఐ లు**
**వెంకటేశ్వర్ రావు, జక్కుల సతీష్ కుమార్**

**ములుగు, జూలై 21, ప్రభాతవార్త :** భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్ ఆధ్వర్యంలో ములుగు సిఐ శంకర్, వెంకటాపూర్, ములుగు ఎస్సైలు వెంకటేశ్వర్ రావు, సతీష్ కుమార్‌లు తెలిపారు. వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న కారణంగా ములుగు, వెంకటాపూర్ మండలాల పరిధిలో కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని పేర్కొన్నారు. ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాళ్లవాగు బ్రిడ్జి తెగిపోయినందున ఘన్‌పూర్ వెళ్లేవారు అబ్బాపూర్ లేదా వెంకటాపూర్ గ్రామాల మీదుగా వెళ్లాలని సూచించారు. బొగ్గుల వాగు మీదుగా జగ్గన్నగూడెం వెళ్లేవారు సర్వాపూర్ నుండి హై లెవల్ బ్రిడ్జి గుంగా అంకన్నగూడెం ద్వారా జగ్గన్నగూడెం పోవాలని తెలిపారు. దేవగిరిపట్నం నుండి అన్నంపల్లి మధ్యలో రోడ్ మీద కూడా లో లెవల్ కాజువే పైన వాటర్ ప్రవాహం ఉన్నందున అట్టి కాజువేను ఎవరు కూడా దాటుటకు ప్రయత్నం చేయరాదని అన్నారు. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మోరంచవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున గుర్రంపేట రోడ్డు తెగిపోయిందని, ప్రజలు వెల్తుర్లపల్లి నుండి అప్పయ్య పల్లి, సతీరారంపురం, కొండాపూర్ వెళ్లే గ్రామ



ప్రజలు వెల్తుర్లపల్లి జంక్షన్ గుండా వయా ఘన్‌పూర్ వెళ్లాలని, బూర్గుపేట వెళ్లే వారు పాలంపేట మీదుగా ఘన్‌పూర్ వెళ్లాలని తెలిపారు. లింగాపూర్ నుండి ఎన్‌హెచ్ 163 గుండా జవహర్ నగర్ వెళ్లే దారిలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నందున నీరు లింగాపూర్ నుండి వెంకటాపూర్ లేదా జంగాలపల్లి గుండా ఎన్‌హెచ్ 163 వ రహదారికి చేరుకోవాలని పేర్కొన్నారు. మత్స్యకారులు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లరాదని తెలియజేశారు. ములుగు సర్కిల్ కి సంబంధించి వరద వల్ల గాని వర్షం వల్ల గాని ఎవరికైనా ఏదైనా అవసరమున్న, ఆపద సమయంలో వెంటనే 100 కు డయల్ చేయాలని ములుగు డీఎస్సీ ఎన్. రవీందర్, సిఐ శంకర్, ఎస్సైలు వెంకటేశ్వర్ రావు, జక్కుల సతీస్ కుమార్‌లు తెలిపారు.

# ములుగు వార్త

## ఉధృతంగా ప్రవాహిస్తున్న సర్వాపూర్ బొగ్గుల వాగు

**స్తంభించిన లోతట్టు ప్రజల రాకపోకలు**
**ములుగు పోలీసుల హెచ్చరిక బోర్డులు**
**గుత్తికోయ గూడెం గిరిజనులకు మూడు**
**నెలల రేషన్ బియ్యం, సరుకులు అందించాలి**
**జిల్లాకు ప్రత్యేక హెలీకాప్టర్ ఏర్పాటు చేయాలి**
**సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయి రవి గౌడ్**




**ములుగు, జూలై 21, ప్రభాతవార్త :** గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ములుగు మండలంలోని సర్వాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బొగ్గుల వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ములుగు పోలీసులు బొగ్గుల వాగు వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. బొగ్గుల వాగు అవతల ఉన్న జగ్గన్న గూడెం మరియు గొత్తికోయ గూడెం గిరిజనులు ఇప్పటి నుండి మూడు నెలల పాటు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటారని వారికి జిల్లా కలెక్టర్ రేషన్, నిత్యావసర సరుకులు అందజేయాలని సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవి గౌడ్ తెలిపారు. సిపిఎం పార్టీ ములుగు ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్ ఆదివారం బొగ్గుల వాగును సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గుల వాగు ములుగు నియోజకవర్గలం లోని కొత్తగూడ, గంగారం మండలాల నుండి వస్తుందని తెలిపారు. గత పది సంవత్సరాల క్రితం జెగ్గన్నగూడెం గ్రామానికి చెంది. ఇద్దరు అక్కా చెల్లెల్లు వర్షాకాలంలో బొగ్గులవాగును దాటుతుండగా వరద నీటిలో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం పోలీసు, రెవెన్యూ, గ్రామపంచాయతీ వారు ప్రజలు వాగు దాటకుండా చర్యలు తీసుకున్నారు. ఇక్కడ ఇద్దరు రిస్కీ టీం మెంబర్స్‌ను ఏర్పాటు చేయాలని రవి గౌడ్ కలెక్టర్‌ను కోరారు. అలాగే వైద్య సేవలు అందించేందుకు ఏఎన్ఎం ను ప్రత్యేకంగా నియమించాలని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు తీసుకునేందుకు ప్రత్యేకంగా హెలీకాప్టర్ ఏర్పాటు చేయాలని కోరారు.

## పెరుగుతున్న గోదావరి

**12 మీటర్లకు చేరిన నీటి మట్టం**



**వాజేడు,జూలై 21, ప్రభాతవార్త:** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతాల నుండి భారీగా నీరు చేరడంతో మండల పరిధిలోని పేరూరు వద్ద 12 మీటర్ల కు చేరింది. మండలం లోని పలు కాజ్‌వేల పైకి గోదావరి వరద నీరు చేరడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పేరూరు, చంద్రుపట్ల రహదారి, గుమ్మడి దొడ్డి , వాజేడు కాజ్‌వేలపైకి నీరు చేరడంతో ఆయా గ్రామాలకు మండల కేంద్రంతో రాకపోకలు నిలిచిపోయాయి. పూసూరు బ్రిడ్జి వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది.

## ములుగు సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు

**తల్లి దండ్రులు, గురువులు**
**చూపిన సన్మార్గంలో నడవాలి**
**ములుగు సాయిబాబా ఆలయం**
**వ్యవస్థాపకులు ఆకుల రజనీ ప్రవీణ్ కుమార్**

**ములుగు, జూలై 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని ప్రేమ్‌నగర్ సాయిబాబా ఆలయంలో గురు పూర్ణిమ వేడుకలు ఆలయ వ్యవస్థాపకులు గురువర్యులు ఆకుల రజనీ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో సుదర్శన హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువర్యులు ఆకుల ప్రవీణ్ మాట్లాడుతూ అజ్ఞానమనే అంధకారాన్ని తొలగించిన తల్లిదండ్రులను, గురువులను మనసులో స్మరణ చేస్తూ వారిని గౌరవిస్తూ వారు చూపిన మార్గంలో నడవడమే గురు పూర్ణిమ విశిష్టత అని ఆయన తెలిపారు. కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.



# ఆపదకాలంలో...మా పోలీసులు సైతం





## వర్షాకాలంలో తడుస్తూ సేవలందించడమంటే ఎవరితోకాదు

### మేడారం దారిపై అక్కడక్కడా విరిగిపడిన చెట్లు

### రోడ్డుపై నిలిచిన దేవతల దర్శనానికి వెళ్లే భక్తుల వాహనాలు

### తన సిబ్బందితో సేవలందించిన తాడ్వాయి ఎస్ఐ

### ఎక్కడా రోడ్లపై చెట్లు పడినా పోలీసులకు సమాచారం ఇవ్వాలి

**మేడారం, జూలై 21, ప్రభాతవార్త:** ప్రజలు ప్రయాణించే సమయంలో రోడ్లపై చెట్లు పడి ఆపదలో ఉన్నారు. పోలీసులు ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నామని మాకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి కోరారు. జిల్లా ఎస్పీ శబరీష్ అదే నినాదం చేస్తున్నారు. గద్దెల వద్దకు వెళ్లే ప్రయాణికులకు, వరదల్లో చికుకున్న వారు ఆపదలో ఉంటే ఆదుకుంటున్నామన్నారు. కుండ పోత వర్షం కురుస్తుంది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఎవరూ బయట సంచరించడం లేదు. కేవలం తాడ్వాయి పోలీసులు మాత్రం మేడారం రోడ్డుకు వర్షంలో తడుస్తూ కనిపించారు. సారలమ్మ గుడి దాటిన తరువాత రోడ్డుపై చెట్లు విరిగి పడ్డాయి. మేడారం వెళ్లే భక్తుల వాహనాలు మునిగి పోయాయి. ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి తన సిబ్బందితో చిన్న చిన్న కొమ్మలను తొలగించారు. పెద్ద కొమ్మలను నరికి వేశారు. జేసిబి మిషన్ సహాయంతో రోడ్డుపై లేకుండా తొలగించారు. వాగు అవతల ఆనారోగ్యంతో బాధ పడుతున్న ఓ ముసమలమ్మను కావడిలో మోసుకొని రోడ్డుకు చేర్చారు. అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. విషయం తెలిసిన పలు గ్రామాల ప్రజలు శబాష్ పోలీస్ అని హర్షం వ్యక్తం చేశారు. ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, ఆర్మి రమేష్, సిబ్బంది గొంది రవీంధర్,ఏఎ స్ఐ చింత నారాయణ, హెడ్ కానిస్టేబుల్ వె ంకన్న, సాంబయ్య, పూజారి రమేష్, సిఆర్‌పిఎఫ్ పోలీసులు తాడ్వాయి , పస్ర మధ్యలో విరిగి పడిన చెట్లను తొలగించారు.

### ఆదుకోవడమే లక్ష్యం : ఎస్పీ శబరీష్



ప్రజలు కష్టకాలంలో ప్రయాణంలో ఉన్నట్లయితే సమాచారం తెలిస్తే అక్కడ పోలీసులు ఉంటారు. వాగులో చిక్కుకున్న, రోడ్లపై చెట్లు పడినా ప్రయాణం ఆగిపోయినా, వర్షాలు కురు స్తున్న ప్రజలకు ఇబ్బందులు కలగడకుండా సేవలు చేయడం పోలీసుల లక్ష్యంగా ముందుకు సాగుతామని, ప్రజలను కాపాడటమే తమ బాధ్యత అని అన్నారు. ఎలాంటి విపత్కర సమస్య ఎదురైనా సమాచారం ఇస్తే అక్కడ మేముంటామని ప్రజలు అ ధైర్య పడవద్దని సూచించారు. ప్రజలు గానీ, ప్రయానికులు గానీ విద్యార్థులు కానీ ఆపదలో ఉంటే సమాచారం ఇవ్వాలని అప్రమత్తం చేశారు.

### భక్తులకు సేఫ్‌గా కొత్తూరు కాజ్‌వే :

భక్తులకు,ప్రయాణికులకు కొత్తూరు కాజ్‌వే సురక్షిత మార్గంగా ఉంది. వరద ప్రవాహంతో కాజ్‌వే నిండి కనిపించకుండా అయింది. విషయం తెలుసుకున్న తాడ్వాయి పోలీసులకు అక్కడకు చేరుకున్నారు. స్థానికుల జేసీబీ సహాయంతో ఇసుకను తోడించి పనులు చేయించారు. దీంతో నీటి ప్రవాహం తగ్గింది. భక్తులు వెళ్లేందుకు వీలు కలిగింది. రెడ్డిగూడెం, కొత్తూరు నార్లాపురం, ఊరట్టం కాలనీ వారు పోలీసులు చేస్తున్న సేవలను కొనియాడారు.




# మంగపేట పోలీసుల హెచ్చరిక

### హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

### మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.ఎస్ఐ




**మంగపేట జూలై21 ,ప్రభాతవార్త** మంగపేట మండలంలోని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమ్తంగా ఉండాలని, గోదావరి పరివాహక ప్రాంతాల్లోకి వరద నీరు వచ్చే అవకాశం ఉందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఏవైనా ఇబ్బందులు ఉంటే మంగపేట స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఆదివారం మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి పేర్కొన్నారు. అందులో బాగంగానే గ్రామాల్లో హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేశారు.

మంగపేట మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉన్న లోతట్టు ప్రాంతాల్లో పోలీసులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. మండలంలోని కమలాపురం గోదావరి ఇంటెక్వెల్ వద్ద , శనిగకుంట వాగు వద్ద, బొమ్మాయిగూడెం వాగు వద్ద , పొద్మూరు గోదావరి వద్ద మండలంలోని పలు ప్రాంతాల్లో మంగపేట ఎస్ఐ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న బారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తడిచిన కరెంట్ స్థంబాలను ముట్టుకో వద్దని, చేపలు పట్టడానికి గోదావరిలోకి, వాగుల్లోకి వెళ్ళ వద్దని, ఈతలకు వెళ్ళ వద్దని, వర్షాల దృష్ట్య అవసరమైతేనే తప్ప బయటకు రావద్దని, రోడ్డు మీదుగా వరద నీళ్ళు పారుతుంటే వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు బయటకు వెళ్ళకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

# అంతర్‌రాష్ట్ర రాకపోకలు బంద్

***వాజేడు,జూలై 21, ప్రభాతవార్త:***




తెలంగాణ, ఛతీష్‌ఘడ్ అంతర్రాష్ట రాకపోకలకు అంత రాయం ఏర్పడింది. మండల పరిధిలోని టేకులగూడెం వద్ద జాతీయ రహదారిపైకి గోదావరి వరద నీరు చేరడంతో రెండు రాష్ట్రాల రాకపోకలు నిలిచి పోయాయి. గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో టేకులగూడెం జాతీయ రహదారిపై పోలీసులు బారికేడ్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. వర్షాలు కురుస్తున్నందు వల్ల గోదావరి ఇంకా పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు ఎవరూ గోదావరి వైపుగా వెళ్లవద్దని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం వెంకటాపురం సీఐ బండారు కుమార్, పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్‌లు టేకులగూడెం, పేరూరు గోదావరి పర్యావక ప్రాంతాల్లో పర్యటించి ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.

### గర్భిణీ స్త్రీలకు ఆస్పత్రికి తరలించిన అధికారులు :




మండల పరిధిలోని ఎర్రగొల్ల గూడెం గ్రామంలోకి గోదావరి నీరు చేరే అవకాశం ఉండటంతో ముందస్తు గానే అధికారులు అక్కడున్నటువంటి గర్భిణీ స్త్రీలను వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని అప్రమత్తం చేస్తూ అధికారులు నిత్యం అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ స్వయంగా లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి ముంపు ప్రభావం ఉన్న ఇళ్లల్లో ఉన్న వారిని అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాహుల్ వర్మ, మండల పంచాయతీ అధికారి శ్రీకాంత్ నాయుడు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ కుమార్, పెద్దగొల్లగూడెం కార్యదర్శి కోటేశ్వరరావు, మెడికల్ ఆఫీసర్ మధుకర్ తదితరులున్నారు.

# భక్తి శ్రద్దలతో గురు పౌర్ణమి వేడుకలు







### బాబా ఆలయానికి పోటెత్తిన భక్తజనం

### మహా అన్నదానం

### పల్లకి సేవలో ఏఎస్పీ

***ఏటూర్‌నాగారం, జూలై 21, ప్రభాతవార్త:***

మండల కేంద్రంలో గురు పౌర్ణమి వేడుకలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా బాబా ఆలయ కమిటీ సభ్యులు ఆలయాన్ని పూలతో మరియు విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలకరించారు. గురు పౌర్ణమి సందర్భంగా బాబాను దర్శించుకునేందుకు భక్త జనం పోటెత్తారు. ఉదయం 5.30 నిమిషాలకు ఆలయ అర్చకులు ఎల్లాప్రగడ భానుప్రకాష్ శర్మ ఆధ్వర్యంలో కాగడహారతి నిర్వహించి 6. గంటల నుండి 7.30 వరకు బాబాకు విశేష ఫల పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు అనంతరం భక్త జన సమూహం నడుమ అర్చనలు, అష్టోత్తర నామాలు నిర్వహించారు. ఉదయం 11. 30 దాతల సహకాంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్థానిక ఏ ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ బాబా ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భాను ప్రకాష్ శర్మ, నాగేశ్వరరావు శర్మలు వేదమంత్రోశ్చరణల నడుమ ఘన స్వాగతం పలికారు. ఏఎస్పీ బాబాను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం జరిగిన జరిగిన బాబా పల్లకి సేవలో ఆయన పాల్గొని బాబా పల్లకి సేఎలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ శాలువాతో ఘనంగా సత్కరించారు. పల్లకి సేవ ద్వారా బాబాను పుర వీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్; ఉపాధ్యక్షులు పర్వతాల కుమార స్వామి, ప్రధాన కార్యదర్వి బచ్చు సతీష్ కుమార్, కోశాధికారి వెంకట్రావు, సహాయ కార్యదర్శి గంజి రమేష్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్‌లు బచ్చు సత్యనారాయణ, చిన్న ముత్తయ్య మరియు ఎలగందుల మాధవ్, మైనర్ బాబు, దయాకర్, వెంకట రామ నర్సయ్య, అటిక సతీష్, సుబాష్, తిరుపతి, లలిత, సుశీల, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**
**-అవసరమైతే తప్ప ప్రజలు ఇంట్లో నుండి బయటకు రావద్దు**
**-గణపసముద్రం, మోరంచవాగులను పరిశీలించిన కలెక్టర్**
**-అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశాలు**

*గణపురం, జూలై 21, ప్రభాతవార్త*

అధికారులు వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఆదివారం భారీ వర్షంలో జిల్లా కలెక్టర్ గణపురం మండలాలలో చెరువులను, మోరంచవాగు ప్రవాహాన్ని పర్యటించి అధికారులను అప్రమత్తం చేశారు. మండలంలోని ఘనప సముద్రం నీటి మట్టం, మత్తడి, చెరువు కట్టను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలేక్టర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మోరంచవాగు ఉధృతంగా ప్రవహిస్తుందని, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావొద్దని సూచించారు. పశువులను మేతకు బయట వదలకూడదని సూచించారు. పశువులను మేతకు బయట వదలకూడదని తెలిపారు. వరద ఉధృతి ఉన్నందున జాలర్లు చేపల వేటకు వెళ్ళొద్దని తెలిపారు. గత సంవత్సరం జులై నెలలో మోరంచపల్లి గ్రామంలో వరదలు సంభవించి పెద్ద ఎత్తున ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరిగిందని, అలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వరద ఉధృతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రజలను





అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణనష్టం జరుగకుండా కాపాడుకోవాల్సిన భాద్యత మనపై ఉందని స్పష్టం చేశారు. మోరంచవాగు మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తుందని వరద ప్రభావం ఇలాగే కొనసాగితే లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని, ప్రజలకు పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. గణపసముద్రం చెరువు నీటిమట్టం రోజు రోజుకు పెరగుతూ ఉందని నీటిమట్టం పెరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తపై అధికారులు అప్రమత్తతో ఉండాలని ఆదేశించారు. గణపసముద్రం చెరువు ద్వారా సాగవుతున్న ఆయకట్టు రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, డి.ఈ బసవ ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాస్, మురళీధర్ రావు, ఎంపిడిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సాగుపై ఆశలు

మొదటి పేజి తరువాయి

జిల్లా వ్యాప్తంగా సాగు చేసే భూమి 1536907 ఎకరాలు ఇప్పటి వరకు 604745 ఎకరాలు మాత్రమే సాగు అయింది. ఇందులో పత్తి 462452 ఎకరాలు సాగు కాగా, మొక్కజొన్న 37516 ఎకరాలు, వరి నాట్లు 20378 ఎకరాల్లో సాగు చేశారు. ఇప్పటి వరకు పునాస పంటలకు కాలం అనువుగా



అయింది. డివిజన్‌లోని రైతులు తమ వ్యవసాయ బావుల వద్ద పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేయగా కొంత మంది వరినార్లు వేసి నాట్లకు సిద్ధం చేయగా మరికొంత మంది వర్షాలు ఆలస్యం కావడంతో ఇప్పుడిప్పుడే వరినార్లు పోస్తున్నారు. నర్సంపేట డివిజన్‌లో సుమారు 2లక్షల50వేల ఎకరాల్లో పలు రకాల పంటలు సాగు అవుతుంటాయి. ప్రధానంగా పాఖాల, రంగాయచెరువు, మాదన్నపేట చెరువులతో పాటు ఇతర చెరువులు కుంటల క్రింద వరిసాగు చేస్తుంటారు. కాగా ఈ ప్రాంతంలో చెరువులు కుంటలు మూడు తడువలు నిండితే కాని వరి పంట చేతికి రాని పరిస్థితి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రైతులు పలు రకాల పంటల సాగుపై మొగ్గుచూపుతున్నారు. ఇప్పటి వరకు నర్సంపేట మండలంలో మొత్తం సాగు భూమి 24514 ఎకరాలు ఉండగా పత్తి 6500 ఎకరాలు, మొక్కజొన్న 550ఎకరాలు పెసర 150 ఎకరాలు, వేరుశనగ 800 ఎకరాలు, జీలుగ 1000 ఎకరాలు, ఆయిల్ ఫామ్ 320 ఎకరాలు సాగు చేయగా సుమారు 4వేల ఎకరాలకు సరిపడా వరి నారుమల్లు వేశారు.



మిగతాది మిర్చిపంట సాగు కోసం వదిలారు. ఒక పాఖాల చెరువు క్రిందనే అధికారికంగా సుమారు 20వేల ఎకరాల వరిసాగు అవుతుంది. పాఖాల సరస్సు పూర్తి స్థాయి నీటిమట్టం 32 ఫీట్లు కాగా ఇప్పటి వరకు 21 ఫీట్ల వరకు నీరు చేరుకుంది. దీంతో పాఖాల ఆయకట్టు క్రింద వరి పంట గ్యారంటీగా పండుతుందనే ఆశలు రైతుల్లో రేకెత్తిస్తున్నాయి. అదేవిధంగా నర్సంపేట మండలంలోని మాదన్నపేట చెరువు 17 ఫీట్లకు గాను సుమారు 8 ఫీట్లకు పైగా నీరు వచ్చింది. రైతులు యుద్ధ ప్రాతిపాదికన వరి నార్లు వేసేందుకు యంత్రాలతో చదును చేస్తున్నారు. వర్షాలు విస్తారంగా కురుస్తుండటంతో రైతులు సంతోషంతో వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వర్షాపాత నమోదు వరంగల్ జిల్లాలో మండలాల వారిగా ఈ విధంగా ఉంది గీసుగొండ 45.4 దుగ్గొండి 84.85 మి.లీ, నల్లబెల్లి 38.2, నర్సంపేట 28.8, ఖానాపురం 34, చెన్నారావుపేట 22.4, సంగెం 27.4, వర్ధన్నపేట 30.2, రాయపర్తి 16.6, పర్వతగిరి 22.8, నెక్కొండ 16.6, ఖిలా వరంగల్ 54.6, వరంగల్ 55.6గా నమోదైంది మరికొద్ది రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలుపడంతో జిల్లాతో పాటు నర్సంపేట డివిజన్లఓ కూడా చెరువులన్ని నిండుకుంటాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# అడవితల్లి ఒడిలో ప్రకృతి అందాలు

**-అలుగు పోస్తున్న బయ్యారం పెద్దచెరువు**
**-పర్యాటకుల సందడి**

*బయ్యారం,జూలై21,ప్రభాతవార్త*

చుట్టూరా గుట్టలు.. మధ్య మన్యం వాగుల నీటిని ఒడిసిపట్టేలా కాకతీయ రాజులు నిర్మించిన బయ్యారం పెద్దచెరువు, పందిపంపుల వాగు ఈ చెరువుకు ప్రధానమైన నీటి వనరు. చెరువుకు ఉత్తర దక్షిణాల్లో ఉన్న కొండల నుండి కూడా వర్షపు నీరు వచ్చి చెరువులో కలుస్తుంది. ఈ చెరువు వద్ద లభించిన 13వ శతాబ్ధంనాటి సంస్కృత శిలాశాసనం కాకతీయుల వంశ చరిత్రను వివరిస్తుంది. వివిధ ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులతో అలుగు వద్ద సందడి నెలకొంది.

**-ఎత్తిపోస్తున్న పాండవుల జలపాతాలు:**

బయ్యారం పెద్దగుట్ట నుండి గత మూడురోజులుగా ఎడతెరిపి లేని వర్షాలకు గుట్టపై నుండి 200మీటర్ల నుండి వరదనీటితో పాండవుల జలపాతం ఆదివారం ఎత్తిపోస్తుండడంతో జిల్లా నలుమూలల నుండి పర్యాటకులు జలపాతం వద్ద సందడి చేసేందుకు పెద్దఎత్తున తరలివస్తున్నారు.



# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

**-నీట మునిగిన పంటలు...**
**-ఆందోళనలో రైతులు**
**-ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని రైతులు వేడుకలు**

*కాటారం, జూలై 21, ప్రభాతవార్త*



ఆరుగాలం కష్టపడి, అప్పుసోప్పు చేసి వరి నాట్లు ,పత్తి, మిర్చి పంటలు సాగుచేస్తే గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వేసిన పంటలు నీటమునిగాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని రేగులాగుడెం శివారులో గత పోటు శివశంకర్, పోటు సమ్మిరెడ్డి, ఎల్లవేని చెన్నయ్య, నాగుల రమ అదేవిధంగా కౌలుదారులైన కోడి రాములు, బుర్రి వెంకరాజు, సూరం రవి, ఒడ సంపత్ తదితరులు పంటలు నీటమునిగి పోయాయి. మండల వ్యాప్తంగా పత్తి పంట సుమారుగా 800 ఎకరాల మేర నీటమునినట్లు, వరి నారుమళ్ల దశలో ఉన్నందున సుమారు 300నుండి 400 ఎకరాల వరకు నీటమునిగినట్లు కాటారం మండల వ్యవసాయధికారి గిరి రామకృష్ణ అంచనాప్రాయంగా తెలిపారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*నర్సంపేట, జులై 21, ప్రభాతవార్త*



విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా నర్సంపేట డివిజన్‌లోని పలు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధ వరెడ్డి తెలిపారు. డివిజన్‌లోని అన్ని మండలాల్లో వర్షాలు కురుస్తున్నందున లోతట్లు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని బావుల వద్దకు వెళ్లే రైతులు చెట్ల క్రింద ఉండకూడదని కరెంటు స్థంబాలను తాకకూ డదన్నారు. అదేవిధంగా రైతులతో పాటు ఆయా గ్రామాల్లోని ప్రజలు వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు ఇండ్లలో ఉండటం మంచిదన్నారు.

# సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు

**-పాల్గొన్న ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

*మహబూబాబాద్,జూలై21,ప్రభాతవార్త*



గురుపౌర్ణమి వేడుకను పురస్కరించుకొని ఆదివారం స్థానిక శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యేను సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మందిర కమిటీ సభ్యులతో కలసి ప్రవచనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. బాబా ఆశీస్సులు జిల్లా ప్రజలకు ఉండాలని అదేవిధంగా పాడిపంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# తీన్మార్ మల్లన్నను కలిసిన కాంగ్రెస్ నాయకులు


*బచ్చన్నపేట, జూలై 21 ప్రభాతవార్త :*



బచ్చున్నపేట తీన్మార్ మల్లన్నను బచ్చు న్నపేట కాంగ్రెస్ నాయకులు కలిసారు. ఆదివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను చేరానయల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీ ందర్ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగిటి నరేష్ మర్యాద పూర్వకంగా కలిశారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న మారేడు గొండ వరద నీరు

### తెగిన గండ్ల నుండి జోరుగా వరద నీరు
### రోడ్డుపై నుండి ప్రవహిస్తున్న వరద నీరు
### నీటి ఉధృతితో రోడ్డుకు పొంచి ఉన్న ప్రమాదం



*వెంకటాపూర్, జూలై 21, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని బూర్గుపేట, లక్ష్మీదేవిపేట గ్రామాల మధ్య ఉన్న మారేడు గొండ చెరువు వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. చెరువు గండ్ల నుండి వస్తున్న వర్షపు వరద నీరు రోడ్డుకు కింద ఉన్న మోరీలు, పైపుల గుండా కొంత వెళ్తుండటంతో 80 శాతం నీరు రోడ్డుపై నుండి ప్రవహిస్తుంది. దీనితో ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వరద నీరు ఉధృతి కారణంగా రోడ్డుకు ఉన్న సైడ్ బర్మ్ మట్టి కోతకు గురవుతుంది. ఇలాగే ఉంటే సైడ్ బర్మ్ మట్టితో పాటు బీటీ రోడ్డు సైతం తెగిపోయి గండ్లు పడే ప్రమాదం ఉంది. గత సంవత్సరం సెప్టెంబర్ మాసంలో కురిసిన భారీ వర్షాలకు రాత్రికి రాత్రే చెరువు కట్ట నాలుగు చోట్ల తెగిపోయింది. వరద కారణంగా బూర్గుపేట గ్రామం ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందగా అందులో ఒకరి మృత దేహం లభ్యం కాగా మరొకరి మృత దేహం దొరక లేదు. ఇప్పటికీ ఏడాది కాలం కావస్తున్న చెరువు కట్ట మరమ్మతుకు నోచుకో లేదు. దీనితో బూర్గుపేట, లక్ష్మీదేవిపేట, పట్వారి పల్లె, పొర్కలపల్లె,



ఆనందపురం తదితర గ్రామాల రైతులు రెండు పంటలు నష్టపోయారు. చెరువు కట్ట మరమ్మతుకు సుమారు రూ. 4 కోట్లతో అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా నిధులు మంజూరు కాలేదు. దీనితో ఈ సంవత్సరం ఖరీఫ్ పంట సైతం రైతులు నష్టపోతున్నారు. చెరువు కు గండ్లు పడి రైతులు పంట నష్టపోవడం ఒక ఎత్తైతే, వరద కారణంగా రోడ్డు పై నుండి వరద నీరు పోతుండటంతో రాకపోకలు స్తంభించాయి. దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉంటే బూర్గుపేట, లక్ష్మీదేవిపేట గ్రామాల మధ్య మారేడుగొండ చెరువు వరద నీరు రోడ్డుపై ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో వెంకటాపూర్ పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. బారికేడ్లు అమర్చి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ప్రాణాపాయం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

# పునరావాస,వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన పీవో

*ఏటూర్‌నాగారం, జూలై 21, ప్రభాతవార్త:*

భారీ వర్షాల దృష్ట్యా మండల కేంద్రంలోని పునరావాస కేంద్రాలైన యూత్ ట్రైనింగ్ సెంటర్, గిరిజన భవన్, పోస్టు మెట్రిక్ బాలికల వసతి గృహాలను ఐటిడిఏ పీవో చిత్రా మిశ్రా ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి మౌలిక వసతులను మరియు ఎండిఆర్ఎఫ్ బృంధాలకు వసతి సౌకర్యాల ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరద ప్రభావిత ప్రాంతమైన దొడ్ల-మల్యాల బ్రిడ్జి సమీపంలో జంపన్న వాగు వరద ఉధృతిని పరిశీలించారు. ఈసందర్భంగా పీవో మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులు ఏర్పడితే పడవల ద్వారా ప్రజలను తరలించడానికి ఎన్డీఆర్ఎఫ్, పోలీసులు, అగ్నిమాపక, మత్స్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. దొడ్ల బ్రిడ్జి వద్ద విధులకు హాజరయ్యే సిబ్బందికి అవసరమైన భద్రత సామాగ్రి రైన్‌కోట్, టార్చ్‌లైట్లు మరియు వారి వేచి ఉండటానికి తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయాలని అధికారులకు



ఆదేశించారు. విధుల్లో సిబ్బందికి ఆహార ఏర్పాట్లు, ఆశ్రమ పాఠశాల చిన్నబోయినపల్లి నందు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వసంతరావు, ఎస్‌వో రాజ్ కుమార్, తహసీల్దార్ జగదీశ్వర్, ఎంపివో కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్మేసిన కారు మబ్బులు

మొదటి పేజి తరువాయి

మరికొన్ని చోట్ల స్వల్పంగా వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడి వాగులు వంకలు ఉప్పొంగడంతో అన్నదాతల ఆశలు చిగురిస్తున్నాయి. జూన్ రెండో వారంలో పడాల్సిన వర్షాలు నెల ఆలస్యం కావడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. కాగా గత నాలుగు రోజుల నుండి వరుణదేవుడు కరుణించగా పలు జిల్లాల్లో కర్షకులు వరినాట్లకు



సిద్ధమవుతున్నారు. మూడు రోజులుగా ఎడతెగకుండా వర్షాలు పడుతుండటంతో చెరువులు,కుంటలు నిండుకుండలా తలపిస్తుండగా వాగులు ఉప్పొంగుతున్నాయి. వరంగల్ ఉమ్మడి జిల్లాలో కొన్ని చోట్ల వంతెనలు దెబ్బతిన్నాయి. ఓరుగల్లు నగరంలో సైతం నాలాలు ఉప్పొంగుతున్నాయి. కాగా వాతావరణ శాఖ ప్రభుత్వ అధికారులు పది జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ జగిత్యాల, భూపాలపల్లి, ఖమ్మం, కొమురంభీంఅసీఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు, వరంగల్ జిల్లాలకు ప్రభుత్వం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మరికొన్ని జిల్లాలో భారీ వర్షాలు పడటంతో చెరువులు, కుంటలు నిండుకుండల్లా తలపిస్తుండగా అన్నదాతలు వరిసాగుకు సిద్ధమవుతున్నారు. మరికొన్ని చోట్ల వర్షాపాతం తక్కువ ఉండటంతో చెరువులు కుంటలు నిండకుండా ముసురు పడుతుండటంతో తమ బావులు చెరువులు నిండటం లేదని ఆయా జిల్లాల రైతాంగం విచారం వ్యక్తం చేస్తున్నారు. కాగా వాతావరణ శాఖ మాత్రం వారం రోజుల నుండి నాలుగు రోజులు భారీ కుంబవృష్టి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు అలర్ట్‌గా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇప్పటికే పత్తి, మొక్కజొన్న, వేరుశనగ పంటలను సాగు చేస్తున్న రైతులు నార్లు పోసి పొలాల్లో వరిసాగును సాగు చేయడానికి నాట్లకు నడూం కడుతున్నారు. వర్షాభావ పరిస్థితుల వలన ఈ సారి వరిసాగుకు నోచుకుంటామో లేదో అన్న ఆందోళనలో ఉన్న రైతులకు ఈ వర్షాలు కాస్త ఉపశమనాన్ని ఇస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర మొత్తంలో సుమారు 27749444 ఎకరాల్లో వరిసాగు చేయడానికి సిద్ధమవుతున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో సుమారు 3,22746 ఎకరాల్లో వరిసాగుకు సిద్ధమవుతున్నట్లు అధికారులు అంచానా వేస్తున్నారు. ఒక వరంగల్ అర్బన్ జిల్లా పరిధిలోనే 1,23119 ఎకరాల్లో వరి సాగుకు అన్నదాతలు సిద్ధమవుతున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. నూటికి 70 శాతం మంది వ్యవసాయాన్ని నమ్ముకున్న అన్నదాతలకు ఈ ఖరీఫ్ సీజన్‌లో మొదటగా వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికి ఈ వారం రోజుల నుండి కరుణించిన వరుణదేవుడి వల్ల ఎడారిగా ఉన్న వరిపొలాలు పచ్చనిపొలాలుగా మారుతండటంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు కాగా రాష్ట్రంలోని మరికొన్ని జిల్లాల్లో వర్షాపాతం హెచ్చుతగ్గులు ఉండటం వలన ఈ సారి రెండు పంటలు పండుతాయా ఒకే పంటకు పరిమితం అవుతుందా అనే అనుమానాలు సైతం అన్నదాతలు వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా వర్షాలు పడుతుండటంతో అన్నదాతల్లో ఆనందం వెల్లివిరుస్తుంది.






## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### ముంపు ప్రాంతంలో పర్యటించిన నగరమేయర్, కమిషనర్

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 21, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ నగరంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ఆదివారం నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి వరంగల్ నగరంలో ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. భద్రకాళి బండ్ ప్రాంతాల్లో వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించి ఇరిగేషన్, బల్దియా శానిటేషన్, ఇంజనీరింగ్, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలక ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బల్దియా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి ఆకతాయిల హల్‌చల్

### నడిరోడ్డుపై గలాట, ట్రాఫిక్ జామ్

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 21, ప్రభాతవార్త*



వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ జంక్షన్ దేశాయిపేట రోడ్డుమీద ఇతర రాష్ట్రానికి చెందిన కొందరు ఆకతాయిలు మద్యం సేవించి నడిరోడ్డుపై హంగామా సృష్టించారు. దాదాపు గంటకు పైగా ఆకతాయిలు నడిరోడ్డుపై గలాటా సృష్టించారు. ఒకరిపై మరొకరు దూషణలు చేసుకంటూ వారిలో వారే కొట్టుకుంటూ రోడ్డున వచ్చిపోయే వారిని భయభ్రాంతులకు గురి చేశారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ జామ్ జరిగింది. దీంతో స్థానికులు మట్టెవాడ పోలీసు ఎస్ఐకి ఫోను చేయగా స్పందించకపోవడంతో మళ్లీ ఇన్స్పెక్టర్ టి.గోపికి సమాచారం ఇవ్వగా స్పందించిన ఆయన వెంటనే పోలీసు సిబ్బందిని పంపించి ఆకతాయిలను చెదరగొట్టి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## గ్రేటర్ ఉద్యోగుల బదిలీల్లో సీనియారిటీ విస్మరించారనే విమర్శలు

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 21, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ దాదాపు పూర్తయినప్పటికీ రాష్ట్రప్రభుత్వం సాధారణ బదిలీల గడువును ఈనెల 31వ తేదీ వరకు పొడిగించడంతో మార్పులు, చేర్పులు ఉండే అవకాశాలు ఉన్నాయంటున్నారు. గ్రేటర్ వరంగల్ ఉద్యోగులను ఆయా ప్రాంతాలకు బదిలీ చేస్తూ తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ సంచాలకులు విపి.గౌతమ్, వరంగల్ ప్రాంతీయ సంచాలకులు, సాహిద్ మసూద్ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగుల బదిలీల్లో అవకతవకలు జరిగాయని సీనియారిటీ విస్మరించారనే విమర్శలతో పాటు ద్వితీయ శ్రేణి అధికారి ఒకరు సదరు ఉద్యోగుల నుంచి పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేశారనే బల్దియాలో ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రజాఆరోగ్య విభాగంలో శానిటరీ సూపర్‌వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు ఖమ్మం కార్పొరేషన్‌కు ఎస్.కరుణాకర్ మహబూబాబాద్‌కు బదిలీలు కాగా, సీనియర్ అసిస్టెంట్ ఇబ్రాయిల్ బదిలీలో భాగంగా ఖమ్మం కార్పొరేషన్‌కు వెళ్లనున్నారు. వీరితో పాటు హెల్త్ అసిస్టెంట్, బిల్ కలెక్టర్లు ఆయా ప్రాంతాలకు బదిలీ అయ్యారు.

# గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్సీకి సీపీఎం వినతి



బచ్చన్నపేట, జూలై 21 ప్రభాతవార్త : 174సర్వే నంబర్‌లో గుడిసెలు వేసుకున్న పేదలందరికి ఇండ్లపట్టాల కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకపోవాలని, వారికి పట్టాలు ఇచ్చి సహకరించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లనకు సీపీఎం నాయకులు ఆదివారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా సీపీఎం బచ్చన్నపేట మండల ఇన్‌చార్జి సుంచు విజేందర్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న కొమురవెల్లి నుంచి జనగామకు వస్తున్న సందర్భంగా బచ్చన్నపేటలో సీపీఎం బృందం మల్లన్నను కలిసి వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు. ఇందుకు స్పందించిన మల్లన్న సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి గుడిసెవాసులకు పట్టాలు వచ్చే విధంగా సహకరిస్తానని తెలిపారన్నారు. అదేవిధంగా గుడిసెలు వేసుకున్న గుడిసెవాసులకు మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వం ఎన్నికల ముందుఇచినచన మాట సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ఐదులక్షలు, సొంత ఇంటిస్థలం ఏలని వారికి ఇంటి స్థలంతోపాటు ఐదు లక్షలు ఇస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట నిలబెట్టుకోవాల న్నారు. అక్రమంగా పేదలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. కార్య క్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, మండల కమిటీ సభ్యులు రామగల్ల అశోక్, పర్వతం నర్సింహులు, కడకంచి బాలరాజ్, చింతల కరుణాకర్, సమ్మయ్య, కనకయ్య పాల్గొన్నారు.

## జిల్లాలో అత్యధికంగా చిల్పూర్‌లో 32.4మి.మీటర్ల వర్షపాతం

### - అత్యల్పంగా నర్మెట-2.2మి.మీటర్ల వర్షపాతం

జనగామ టౌన్, జూలై 21 ప్రభాతవార్త : జనగామ జిల్లాలో గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు అక్కడక్కడ ఓ మోస్తరుగా వర్షపాతం నమోదైనా కొన్నిచోట్ల వర్షపాతం చాలా తక్కువగా నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆదివారం వాతావరణ శాఖ అధికారులు సూచించిన విధంగా జనగామ జిల్లాలో అత్యధికంగా చిల్పూరులో 32.4మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, అత్యల్పంగా నర్మెటలో 2.2మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో వర్షపాతం నమోదు వివరాలు అధికారులు తెలిపినప్రకారం ఇలా ఉన్నాయి... చిల్పూరు-32.4మిల్లీ మీటర్లు నమోదు కాగా, స్టేషన్‌ఘన్ పూర్‌లో 30.2మి.మీ., జఫర్‌గడ్-29.4మి.మీ., పాలకుర్తి-19.6మి.మీ., దేవరుప్పుల-18.4మి.మీ., జనగామ- 16.4మి.మీ., బచ్చన్నపేట- 15.6మి.మీ., లింగాలఘణపురం-14.2మి.మీ., కొడకండ్ల- 13.8మి.మీ., రఘునాథ పల్లి 13.4మి.మీ., తరిగొప్పుల-10.2మి.మీ., నర్మెట-2.2మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదుకాగా, జిల్లా వ్యాప్తంగా మొత్తం 215.8మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## ఎలక్ట్రిక్ వెహికిల్స్ షోరూమ్‌ను ప్రారంభించిన ఝాన్సీరెడ్డి

పాలకుర్తి, జూలై 21 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో పట్టణాల నుంచి పల్లెల వరకు పెట్రోల్, డీజిల్ వాహనాలను తలదన్నే రీతిలో అన్నిసౌకర్యాలతో ఎలక్ట్రికల్ వెహికిల్స్ ముందుకు దూసుకపోతున్నాయి. అందులో భాగంగానే మండలకేంద్రంలోని విస్నూరు రోడ్‌పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏడీఎంఎస్ ఎలక్ట్రికల్ వెహికిల్స్ షోరూం ను కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ప్రారంభించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, పార్టీ ముఖ్యనాయకులు, యూత్‌నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్బంగా జనగామ కర్ణాకర్ రావుకు పూర్వ విద్యార్థుల సన్మానం

కాటారం, జూలై 21, ప్రభాతవార్త



గురు పౌర్ణమి సందర్భంగా కాటారంలోని ఆదర్శ విద్యాసంస్థల అధినేత జనగామ కర్ణాకర్ రావుని స్వయంకృషి స్వచ్చంద సేవా సంస్థ కాటారం ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు కొట్టే సతీష్, పొన్నం సుమన్, కడారి విక్రమ్, పసుల కృష్ణంరాజు, జంగిల్ సాయి, పసుల సందీప్ మొదలైన వారు శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జీవితంలో ఉపాధ్యాయుల కృషిని గుర్తు చేసుకోవడం జరిగింది. విద్యార్థుల భవిష్యత్తులో తల్లిదండ్రులతో పాటు గురువుల కృషి ముఖ్యమైనదని స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు కొట్టే సతీష్ తెలిపారు.

## చెరువును తలపిస్తున్న కాలనీ..!

తరిగొప్పుల, జూలై 21 ప్రభాతవార్త :



రెండుమూడు రోజులుగా కురుస్తున్న తేలికపాటి వర్షానికి చెరువులు,కుంటలలో నీరులేకున్నా మాత్రం పలు కాలనీలు మాత్రం చెరువులు, కుంటలను తలపిస్తున్నాయి.... తరిగొప్పుల మండలం అక్కరాజుపల్లి గ్రామంలోని ఏడవ వార్డులో కొద్దిపాటి చిరుజల్లులకే వరదతో కాలనీ మొత్తం నిండిపోతుందని, గత కొద్ది సంవత్సరాలుగా ఈవిధంగానే జరుగుతుందని, ఈవిషయమై ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా అధికారులు చోద్యంచూస్తున్నారు కానీ పట్టింపులేదన్నారు. రెండుమూడు రోజులు భారీ వర్షాలు ఉండడం వల్ల కాలనీ వాసులు ఇళ్లలోకి నీళ్లు వస్తాయని భయాందోళనకు గురవుతున్నారు. ఈవర్షం పునీటితోపాటు పాములు తేళ్లు ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయని, అధికారులు స్పందించి కాలనీ సమస్యను వెంటనే తీర్చాలని కాలనీ వాసులు వేడుకుంటున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని వినతి

బచ్చన్నపేట, జూలై 21 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడంతోపాటు కొడ్వటూరు సిద్దులగుట్టను ప్రభుత్వపరంగా అభివృద్ధిచేసి నిధులు మంజూరు చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు జనగామ జిల్లా పర్యటనలో డీసీసీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో పర్యటన నేపథ్యంలో భాగంగా తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కోఆర్డినేటర్, టీం సీనియర్‌నాయకుడు తుప్పతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం వినతిపత్రం అందచేశారు. దీనికి ప్రతిగా మల్లన్న స్పందించి తప్పకుండా బచ్చన్నపేటకు జూనియర్ కళాశాల మంజూరుతోపాటు సిద్దులగుట్ట అభివృద్ధికోసం పాలకమండలిలో ప్రస్తావించి నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. కార్యక్రమంలో తీన్మార్ మల్లన్నటీం జిల్లా అధ్యక్షులు మంద దిలీప్, నాయకులు చిర్ర వీరస్వామి, గండి ప్రవీణ్, ఆత్మకూరి సునీల్‌కుమార్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## శాఖాంబరీ దేవీ అలంకరణలో చండికా అమ్మవారు

### -శ్రీసోమేశ్వర ఆలయంలో ఘనంగా శాఖాంబరీ ఉత్సవాలు

పాలకుర్తి, జూలై 21 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో ప్రముక పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని శ్రీచండికా అమ్మవారి దేవాలయంలో పార్వతీదేవి శాఖాంబరీ దేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ఆషాడ శుద్ధ పౌర్ణమి శాఖాంబరీ దేవి చివరిరోజు సందర్భంగా సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, శ్రీసూక్త పూజా విధానముగా విశేష అలంకరణ, సుమారు మూడుక్వింటాళ్ల కూరగాయలు, ఆకుకూరలతో అమ్మవారిని శాఖాంబరీ దేవీగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు, వరంగల్ భద్రకాళి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో విద్యుత్‌పట్ల తస్మాత్ జాగ్రత్త..!

### - సీఐ రఘుపతిరెడ్డి

జనగామ టౌన్, జూలై 21 ప్రభాతవార్త :



వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని జనగామ సీఐ రఘుపతిరెడ్డి సూచించారు. ఈసందర్భంగా ప్రజలు తీసుకోవాల్సి న జాగ్రత్తలను ఆయన వివరించారు. తడిసిన కరెంట్ స్తంభాలను ముట్టుకోరాదని, విద్యుత్ లైన్‌కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదన్నారు. అలాగే విద్యుత్‌లైన్‌కు చెట్టుకొమ్మలు తగిలితే సంబంధిత సిబ్బందికి తెలియచేయాలన్నారు. పార్కులలో గానీ గ్రౌండ్‌లో గానీ విద్యుత్‌స్తంభాలను ముట్టుకోవద్దని తెలిపారు. క్లాస్‌రూంలో ఉన్న స్విచ్‌బోర్డులను తడిచేతులతో ఎట్టిపరిస్థితుల్లో ముట్టుకోరాదన్నారు. ఆరుబయట వెలుగుకోసం పెట్టిన లైట్లు నీటితో తడవకుండా జాగ్రత్త వహించాలని, కరెంటుకు సంబంధించిన వస్తువులను తడిచేతులతో అసలు ముట్టుకోవద్దన్నారు. ఎవరూ కూడా కరెంటు వస్తువులవద్దకు రాకుండా చూసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఉతికిన బట్టలను ఇనుప తీగలపై ఆరవేయకూడదని, గాలి దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను కూడా ముట్టుకోవద్దన్నారు. అలాగే కరెంటు లైన్‌కింద సెల్‌ఫోన్ మాట్లాడకూడదని తెలిపారు. ఇంటిలోనికి వచ్చే విద్యుత్ సర్వీస్ వైర్ ఏమైనా డ్యామేజ్ అయినచో వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బందికి తెలియచేయాలన్నారు.

## చెరువులు నిండక రైతన్న ఆందోళన

తరిగొప్పుల, జూలై 21 ప్రభాతవార్త : కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలతో ముంపుకు గురవుతున్న ప్రాంతాలు ఉండగా జనగామ జిల్లాలో కురుస్తున్న వర్షాల వల్ల అక్కడక్కడ చెరువులు కుంటలు కొద్దిమాత్రం నిండినా తరిగొప్పుల మండలకేంద్రంలోని పెద్దచెరువు, గొల్లకుంట చెరువు పరిసర గ్రామాల చెరువులలో కొంతమేరైనా నీరు చేరకపోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. రెండుమూడు రోజులుగా కురుస్తున్న తేలికపాటి వర్షానికి భూతి తడిగా మారిందే తప్ప చెరువులు, కుంటలలో నీరు నిల్వ ఉన్నదన్న భరోసా, భూగర్భజలాలు పెరిగాయన్న ధీమా లేదని రైతులు వాపోతున్నారు. వరుణదేవుడు కరుణించి కుంభవర్షం కురిపించి చెరువులు, కుంటలు నింపి మత్తడులు పడి పరవశింపచేయాలని మండల రైతన్నలకు వేడుకుంటున్నారు.



# దుగ్గొండిలో గురుపౌర్ణమి పూజలు

దుగ్గొండి, జులై 21, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సునంద దంపతులు పాల్గొని పూజలు చేశారు. శ్రీలక్ష్మినర్సింహస్వామి పూజ సుదర్శన యాగం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుగ్గొండి ప్రజలకు సు:ఖసంతోషాలతో ఉండాలన్నారు. వర్షాలు బాగా కురిసి చెరువులు సమృద్ధిగా నిండి రైతుల



పంటలు సమృద్ధిగా పండాలన్నారు. కుమారుడు రేవూరి వెంకటనారాయణరెడ్డి, భార్య హారిక, దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాండవుల రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ పెంచాల సతీష్, నల్లబెల్లి సుదర్శన్, కొలగాని రవి, యుగేందర్ పాల్గొన్నారు. కాగా మండల కేంద్రం బస్టాండు సెంటర్‌లో గురుపౌర్ణమి వేడుకల దేవుళ్లపల్లి, సదానందం, రాజమణి ఆధ్వర్యంలో పూజలు చేశారు. భక్తులు భజనలు చేశారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కక్కెర్ల బాబు, పోలోజు సాంబయ్య, పోలోజు బ్రాహ్మణచారి, కక్కెర్ల రాజు, పర్లపల్లి నర్సయ్య, కన్నం కట్టయ్య, పోలోజు శ్రీహరి, యాదగిరి నాగరాజు, మడిపల్లి శాంత, కక్కెర్ల శ్రీవాణి, రావుల శిరీష, దేవుళ్లపల్లి కవిత, వావిళ్ల లావణ్య, కక్కెర్ల రమాదేవి, పోలోజు గీత, గై మమత, కక్కెర్ల లక్ష్మి పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## మిత్రుడి కుటుంబానికి చేయూత

చెన్నారావుపేట, జులై 21, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో మిత్రుడు కుటుంబానికి తోటి స్నేహితులు ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల కార్యదర్శి ఎడ్ల రమేషన ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు అతనితో పాటు చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన పదో తరగతి మిత్రులు స్నేహితుడి మృతిపట్ల విచారణ వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమవంతు సహాయంగా మిత్రుడి కుటుంబానికి రూపాయలు 23200 అందించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు చింతకాయల లక్ష్మీనారాయణ, మండల మల్లయ్య, కుసుమ శ్రీనివాస్, హంస సాంబయ్య, రాజన్న, కన్నం భాస్కర్, మొగులాజి ఈశ్వర్, నాంపల్లి శ్రీనివాస్, ఒంటరి రాములు, నాంపల్లి, సంపత్, కుండె కోటేశ్వర్, కందకట్ల ఆనంద్‌కుమార్, స్వామి, లక్ష్మణమూర్తి బాబు, సురేందర్, అశోక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అక్కల్‌చెడ గ్రామస్తుల ఆర్థిక సహాయం

నాయిబ్రాహ్మణుడి కుటుంబానికి మండలంలోని అక్కల్‌చెడ గ్రామస్తులు హరియానాయక్‌తండా వాసులు అండగా నిలిచారు. రమేషన మృతిపట్ల విచారణ వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తమవంతు సహాయంగా ఆదివారం రూ.8వేల సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తండావాసులు బాదావత్ పెద్దవీరు, లావుడ్య వెంకన్న, పులిశేరు రాజేందర్, బాదావత్ క్రిష్ణ, బాదావత్ వీరు, దేవ్‌సింగ్, కిషోర్, బీమా, సంతోష్, మల్లు రవి తదితలు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ఇల్లు నేలమట్టం

**నష్టపరిహారం అందించాలని బాధితురాలు వేడుకోలు**

మహాముత్తారం, జూలై 21, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు ఉప్పొంగి అటవీ గ్రామాల ప్రజలు బిక్కిరి అవుతున్నారు. అదేవిధంగా నిరుపేద కుటుంబాలకు చెందిన ఇండ్లు కురుస్తున్న వర్షాలకు గోడలు కూలి నేలమట్టమవుతున్నాయి. వివరాలకు వెళ్తే..మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామానికి చెందిన పురుషోత్తం రామక్క అనే నిరుపేదరస్తురాలుకు చెందిన ఇల్లు వర్షాల కారణంగా నేలమట్టమయింది. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో రామక్క భర్త రాజయ్య, కుమారుడూ పోచయ్య నిద్రలో ఉండిపోయారు. ఇరుగుపొరుగువారు వచ్చి వారిని బయటకు తీయడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వర్షాల కారణంతో తమ ఇల్లు నేలమట్టమవడంతో నిలువ నీడ లేకుండా పోయిందని బాధితురాలు వేడుకుంది. ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందించి నిరుపేద కుటుంబానికి ఇండ్లు మంజూరు చేయాలని గ్రామస్తులు, బాధిత కుటుంబం ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధికారులను వేడుకున్నారు.

## ఆర్టీసి నియామక అపెండెంట్ తేదిని ప్రకటించాలి

నర్సంపేట, జులై 21, ప్రభాతవార్త

వచ్చే అసెంబ్లీ సమావేశంలో ఆర్టీసిని ప్రభుత్వ విలీన అపాయింటెడ్ డేటు ప్రకటించాలని వచ్చే శాసనసభ సమావేశాల్లో ఆర్టీసీ నియామక అపెండెంట్ తేదిని ప్రకటించాలని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నర్సంపేట డిపో అధ్యక్షులు ఒరుగంటి కొమ్మాలు సెక్రటరి జీకే స్వామి, జిల్లా నాయకులు జె.సంపత్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర ఆత్మకంగా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి భరోసాను కల్పించారు. రైతులకు రుణమాఫీ చేసి బలాన్ని చేకూర్చారు. ఉచిత కరెంటు 200 యూనిట్లు ఇచ్చి ఎంతో ఆదర్శంగా నిలిచారు. ప్రజలకు ప్రభుత్వం పథకాలు అందిస్తూ ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు ఆర్టీసి కూడా అసెంబ్లీ సమావేశాలలో అటెండెంట్ డేట్ ప్రకటంచి ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఒరుగంటి కొమ్మాలు సెక్రటరి జీకే స్వామి, జిల్లెల్ల సంపత్, ముఖ్యమంత్రిని వేడుకొనుచున్నారు. కార్మికులు ఎంతో ఆశతో ఆర్టీసిని ప్రభుత్వ విలీనం చేస్తారని ఎదురుచూస్తున్నారని వారన్నారు.

## కాలువ నిర్మాణంపై స్పందించిన అధికారులు, కాంట్రాక్టర్

చెన్నారావుపేట, జులై 21, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సైడ్ కాలువల నిర్మాణంపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టారు. అకాల వర్షం కారణంగా గ్రామంలో ఇల్లు నీటితో నిడుతున్నాయని నిన్న వివిధ పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించి అధికారులు, కాంట్రాక్టర్, తాక్కాళికంగా నీరు పోయే విధంగా చర్యలు చేపట్టారు. పూర్తి స్థాయిలో అధికారులు గ్రామానికి వచ్చి సమస్యను మరింత త్వరగా పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు. సైడు కాలవలను క్లియర్ చేయడం కోసం అధికారులకు కాంట్రాక్టర్‌కు మద్దతు తెలిపారు. మాజీ సర్పంచ్ చింతకింది అశోక్, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి బాషమియా, కార్యదర్శి పరికి మధుకర్, సభ్యులు పోగుల అశోక్, రాజు, సమ్మెల కృష్ణ, కుక్కల సతీష్, బోయిని రాజు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాజీ సర్పంచ్‌కి కష్టకాలం

**-కూలిన ఇల్లు**

**-ఆదుకోవాలని విజ్ఞప్తి**

చిట్యాల, జూలై 21, ప్రభాతవార్త

చిట్యాల మాజీ సర్పంచ్ బుర్ర నర్సయ్య పెంకుటిల్లు గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కూలిపోయింది. దీంతో నిలువ నీడ లేకుండా పోయింది. గతంలో నరసయ్య చిట్యాల గ్రామపంచాయతీకి సర్పంచిగా పనిచేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలిచారు. కొంతకాలం వాటర్ ప్లాంట్‌ను నడుపుతు కాలం ఎల్లదిశాడు. ఉన్న వాటర్ ప్లాంట్ కాస్త రిపేర్ వచ్చి ప్రస్తుతం ఇంటికి పరిమితమయ్యాడు. కాంగ్రెస్ పార్టీలో ఇప్పటికి కొనసాగుతున్నప్పటికి అతనికి ఇలాంటి గుర్తింపు రాలేదు.



నరసయ్య దంపతులు ఇంట్లో ఉండగానే ఇల్లు కూలిపోవడంతో ప్రమాదం నుండి బయటపడ్డారు. ప్రభుత్వం అధికారులు స్పందించి, ఇల్లు కూలిపోయి, నిలువ నీడ లేకుండా ఉన్న మాజీ సర్పంచ్ బుర్ర నరసయ్యకు ఆర్థిక సహాయం అందించి, పక్కా గృహాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆశాలకు 18వేల వేతనం ఇవ్వాలి

**-టార్గెట్స్ పేరుతో వేధింపులను అరికట్టాలి**

**-ఉద్యోగ భద్రత కల్పించాలి**

**-బీఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**

నర్సంపేట, జులై 21, ప్రభాతవార్త

ఆశలకు ఉద్యోగ భద్రత కల్పించాలని మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా వేతనం 18వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని ఆశ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోష బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఆశ యూనియన్ వరంగల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జిల్లా నాయకురాలు కలవాల లలిత అధ్యక్షతన గ్రీన్ రిసార్ట్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనిచేస్తే పారితోషకం అని చెప్పి పారితోషికం లేనటువంటి పనులను అనేకం



చేయించడం సరికాదని సబ్ సెంటర్ డ్యూటీలు జాబ్ చార్జ్‌లో లేకున్నా సబ్ సెంటర్ డ్యూలీలు చేయాలని ఆశాల మీదికి ఒత్తిడి తేవడం సరికాదని అన్నారు. వెయ్యి జనాభాకి ఒక ఆశ వర్కర్ అని రిక్రూట్మెంట్ చేసుకొని ఇప్పుడు జనాభా పెరుగుతున్న కొత్త ఆశాలను రిక్రూట్ చేసుకోకుండా ఉన్న ఆశాలకు పని భారం పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విధులు నిర్వర్తిస్తూ చనిపోయిన ఆశ కుటుంబాల నుండి ఒకరిని అర్హత కలిగిన ఆశగా ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వం రిజిస్టర్‌లను ప్రింట్ చేసి ఇవ్వాలని పెండింగ్‌లో ఉన్న నేషనల్ ప్రోగ్రామ్‌ద సంబంధించిన అలవెన్స్‌లను వెంటనే రిలీజ్ చేయాలని అన్లైన్లో పేరుతో ఒత్తిడి చేయడానికి మానేయాలి ఎన్నికల ముందు ఆశ వర్కర్లకు ఇచిచన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేకపోతే భవిష్యత్తులో జరగబోయే బడ్జెట్ సమావేశాల సందర్భంగా చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంజుల, రాష్ట్ర నాయకురాలు భవానీ, అనిత జిల్లా నాయకులు నాగమణి, సంధ్య, మహేశ్వరి, రమ, మధులత, మాధవి, మధులత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు

**-భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్ ఆదేశం**

**-తహసీల్దార్ రవికుమార్**

మల్హర్‌రావు, జూలై 21, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణీ కార్యక్రమాన్ని భారీ వరాషల నేపథ్యంలో 22వ తేది(సోమవారం) నాడు తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు మండల తహసీల్దార్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నిరంతరాయ వర్షాలు వల్ల జిల్లాలోని గోదావరి, మానేరు చెరువులు, వాగులు పొంగి పొర్లుతున్నందున అధికారులు అత్యవసర విధుల్లో నిమగ్నమై ఉన్నందున జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశానుసారం రద్దు చేయడం జరిగిందని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని రావొద్దని ఆయన సూచించారు.

# ట్రాక్టర్‌లో కూర్చున్నది ఎవరో కాదు

**-నెల రోజుల క్రితం జిల్లా కలెక్టర్‌గా విధులు చేపట్టిన రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



అల్పపీడన ప్రభావంతో జిల్లావ్యాప్తంగా వరద ఉగ్రరూపం దాల్చింది. కార్యాలయంలో కూర్చుని మానిటరింగ్ చేయకుండా వర్షం కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించి వరదలు, వర్షాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు, సమస్యలను నేరుగా తెలుసుకోవాలనే సంకల్పంతో శనివారం జిల్లాల్లో అత్యంత మారుమూల మండలమైన పలిమెల వెళ్లారు. కారు వెళ్ళలేని ప్రాంతం కావడంతో ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి ట్రాక్టర్‌పై వెళ్లి, అక్కడి నుండి స్పీడ్ బోట్‌లో దమ్మూరు గ్రామానికి చేరుకొని ప్రజలతో మమేకం అయ్యారు. వరదలకు తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలు గురించి అధికారులకు ఆదేశాలు జారీ చేసి జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఛత్తీస్ గడ్ సరిహద్దు మారుమూల గ్రామమైన దమ్మూరులో పర్యటించి ప్రజలు సమస్యలను తెలుసుకున్నారు. ఇంతటి మారుమూల తీవ్రవాద ప్రభావిత ప్రాంతంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే పర్యటించి సమస్యలు తెలుసుకోవడం పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంతవరకు కుగ్రామమైన మా గ్రామానికి కలెక్టర్, ఎస్పీ రాలేదని ఇలాంటి పరిస్థితుల్లో మా గ్రామానికి వచ్చి మాతో మమేకం కావడం చాలా సంతోషమంటున్నారు గ్రామస్థులు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## సాయిబాబా దేవాలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**-ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు**

**-ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం**

గణపురం, జూలై 21, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం ప్రభాతసేవ, కాకడ హారతి, 6గంటలకు సాయినాథులకి మంగళ స్నానం, సంస్థాన పూజ అనంతరం మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ అర్చకులు వినయ్ మధ్యాహ్న హారతి నిర్వహించి ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలయ నిర్వాహకులు , భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అన్నదాన కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గాల ఆగమారావు అమృతమ్మ, వెంకటనారాయణ రావు స్వరూప, సాయిబాబా సేవా సమితి సభ్యులు కొప్పూరు సాయితేజ, పల్లెబోయిన అరవింద్, కోటగిరి నిఖిల్, పెండ్యాల వెంకటేష్, వడ్లకొండ రాహుల్, మచ్చిక అక్షయ్, మొగిలిపాక శ్రీనివాస్, గట్టు రవీందర్, కట్కూరి శ్రీనివాస్, కొప్పూరి శ్రీనివాస్, ల్యాదల్ల యాదగిరి, వరకాల సన్నీరేపాక రాజేందర్, ఎంపీ చోటామియా, పోశాల మహేష్, సుధాకర్ రెడ్డి, గుర్రం జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తడి పోస్తున్న ధర్మారావుపేట ఊర చెరువు

**-మరమ్మతుల నేపథ్యంలో చెరువుకు ఎలాంటి సమస్య లేదు**

**-ఐబీ ఈఈ వెంకటేశ్వర్లు**

గణపురం, జూలై 21, ప్రభాతవార్త

మండలంలోని ధర్మారావుపేట ఊర చెరువు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకొని మత్తడిపోస్తున్నట్లు ఐబి ఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఐబీ అధికారులతో కలిసి ఈఈ వెంకటేశ్వర్లు ఊర చెరువును పరిశీలించారు. గత సంవత్సరం భారీ వర్షాల సందర్భంగా సరస్సుకు పలుచోట్ల గండ్లు పడగా ఈ వ్యవసాయ సీజన్‌లోనే సుమారు రెండు కోట్లతో కట్టక గండ్లు పోయడంతోపాటు మత్తడికి మరమ్మతులు చేశారు. గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చెరువు పరిస్థితిని అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ త్వరితగతిన మరమ్మత్తులు పూర్తి చేసినప్పటికి సరస్సు భద్రతకు ఎలాంటి ముప్పు లేదని ప్రస్తుతం సరస్సు ఉధృతంగా మత్తడి పోస్తుందని తెలిపారు. ఈ వ్యవసాయ సీజన్‌లో సరస్సు ఆయకట్టు పూర్తిస్థాయిలో సాగవుతుందని ఆయన తెలిపారు. ఆయన వెంట ఐబి డిఈఈ బసవ ప్రసాద్ గౌడ్ ఏఈఈలు మహేందర్ రామారావు తదితరులున్నారు.



## గుడిసె వాసుల సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, జూలై21, ప్రభాతవార్త



సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో సర్వేనెంబర్ 280లో గుడిసెలు వేసుకున్న గుడిసె వాసుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఇబ్బందులు పడుతున్న గుడిసె వాసులను పరామర్శించారు. వర్షాలు అధికంగా కురుస్తున్న క్రమంలో జాగ్రత్తగా ఉండాలని, పాములు, తేళ్ల ఎక్కువగా ఉంటాయని వాటి విషయంలో జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రభుత్వం గుడిసె వాసులకు న్యాయం చేయాలని, పట్టాలు తక్షణమే మంజూరు చేసి మంచినీటి సౌకర్యంతో పాటు ఇతర సదూపాయాలు కల్పించాలని కోరారు. విద్యుత్ సౌకర్యం లేక చీకటిలో మగ్గుతున్నందున ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కరెంట్ సౌకర్యం కల్పించాలని సోతుకు ప్రవీణ్‌కుమార్ కోరారు.

## మహాసభల పోస్టర్ విడుదల

భూపాలపల్లి, జూలై21, ప్రభాతవార్త



భారత నాస్తిక సమాజం 3వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతాల రాజు భవన్‌లో ఆదివారం విడుదల చేశారు. భారత నాస్తిక సమాజం తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభల పోస్టర్‌ను భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటీ సభ్యులు, సైంటిఫిక్ ఫెడరేషన్ నేషనల్ కో ఆర్డినేటర్ చార్వాక, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో నాయకులు నీరటి రాజన్న, జి రాములు, జి పోషమల్లు, జైపాల్‌సింగ్, వేరేటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో అధికారులు ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలి

**-ఎమ్మెల్యే జిఎస్ఆర్ జిల్లా అధికారులతో కలిసి మోరంచపల్లి వాగు ఉధృతి పరిశీలన**

**-పొంగి ప్రవహిస్తున్న వాగులపై అధికారులు ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలి**

భూపాలపల్లి రూరల్, జూలై 21, ప్రభాతవార్త



భూపాలపల్లి ఎమ్మెల్యే ప్రసాద్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మొరంచపల్లి వాగు ఉధృతితో పాటు పరిసరాలను పరిశీలించారు.

భూపాలపల్లి నియోజకవర్గంలో గత ఐదు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో పొంగి ప్రవహిస్తున్న వాగులపై ఎప్పటికప్పుడు అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. ఆదివారం సాయంత్రం జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ డిఈ ప్రసాద్, భూపాలపల్లి ఎమ్మార్వో, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎండి ఇక్బాల్, అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయని, వరద ఉధృతి గల వాగుల పరివాహక ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఎవరికి ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా వాగులపై రోడ్లు కల్వర్టులు బ్రిడ్జిలా వద్ద అప్రమత్తంగా ఉండాలని ప్రజలను అన్ని విధాలుగా అప్రమత్తం చేయాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి వెళ్లద్దని విజ్ఞప్తి చేశారు. గతేడాది ఇదే నెలలో మోరంచపల్లె గ్రామంలో వరదలు సంభవించి పెద్ద ఎత్తున ఆస్తి ప్రాణ నష్టం జరిగిందని ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా అధికారులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మోరంచవాగు మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తుందని వరద ప్రభావం ఇలాగే కొనసాగితే లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందా అని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఘనపనసముద్రం చెరువు నీటిమట్టం రోజురోజుకు పెరుగుతూ ఉందని నీటిమట్టం పెరిగితే తీసుకోవల్సిన జాగ్రత్తలపై అధికారులు అప్రమత్తతతో ఉండాలని ఆదేశించారు. ఘనపసముద్రం చెరువు ద్వారా సాగుతున్న ఆయకట్టు రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా మరియు ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు బుర్ర కొమురయ్య, చాడ రఘునాథరెడ్డి, దాట్ల శ్రీనివాస్, అప్పం కిషన్, అంబాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవాలను విజయవంతం చేయాలి

భూపాలపల్లి, జూలై21, ప్రభాతవార్త

బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవాలను విజయవంతం చేయాలని ఆ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ కార్మికులను కోరారు. భూపాలపల్లి పట్టణంలోని బీఎంఎస్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1955 జూలై 23న మధ్యప్రదేశ్ భూపాల్‌నగరంలో ఆవిర్భవించిన బీఎంఎస్ ఈ జూలై నాటికి 69 సంవత్సరాలు పూర్తి చేసుకొని 70 సంవత్సరాలు అడుగిడుతున్న క్రమంలో ఆవిర్భావ వేడుకలను నిర్వహించటం జరుగుతుందన్నారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికులు బిఎంఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు వి సుజేందర్, ఆర్ నర్సింగరావు, పాంద్రాల మల్లేష్, ఎం దామోదర్‌రావు, ఎండి యూసుఫ్, అన్నం శ్రీనివాస్, కే సదానందం, గట్ల వెంకటనారాయణ, రెడ్డి గణేష్ పాల్గొన్నారు.



# అవినీతికి పాల్పడిన ఉద్యోగుల డిప్యూటేషన్‌ను రద్దు చేయాలి

-ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌నాయక్

మహబూబాబాద్,జూలై21,ప్రభాతవార్త

అవినీతికి పాల్పడిన ఉద్యోగుల డిప్యూటేషన్‌ను వెంటనే రద్దు చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు దాదాపు 3నుండి 10సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి ఇటీవల బదిలీలు చేయడం జరిగిందన్నారు. కొందరు మాత్రం జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న వారు అవినీతి అక్రమాలకు పాల్పడి



ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసి ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న పేద పిల్లల కడుపుకొట్టి డైట్ బిల్లులలో 20శాతం కమిషన్లు తీసుకొని అక్రమ సంపాదనకు అలవాటు పడ్డారని ఆరోపించారు. అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ వారు డిప్యూటేషన్ల పేరుతో అదే జిల్లా కార్యాలయంలో ఉద్యోగం పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ విదంగా అవినీతి అక్రమాలకు అలవాటు పడ్డ ఉద్యోగుల డిప్యూటేషన్‌ల ను వెంటనే రద్దు చేయాలన్నారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షులు హతిరాంనాయక్, రవినాయక్, కిరణ్‌నాయక్, సాయినాయక్, రాజేందర్‌నాయక్ పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-సిఐ హతిరాం

మరిపెడ,జూలై21,ప్రభాతవార్త



గత మూడు రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాధావత్ హతిరాం అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ వర్షాలు అధికంగా కురుస్తున్నందున వాగులు, వంకలు, చెరువులు, కుంటల వద్దకు ఎవరు వెళ్లోద్దన్నారు. విద్యుత్ స్థంభాల తాకొద్దని సూచించారు. వర్షాకాలంలో బైక్‌జర్ని చేసేవారు హెల్మెట్, రైన్‌కోట్ ధరించి తక్కువ స్పీడ్‌తో వెళ్లాలన్నారు. అత్యవసరమైతే తప్పా ఎవరు రోడ్లమీదరకు రావొద్దని 100కు డయల్ చేయాలన్నారు. సిఐ వెంట మరిపెడ ఎస్సైలు ఎస్.కె తాహెర్‌బాబా, సంతోష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# వింత వ్యాదులతో శునకాల స్వైర వివారం

-బెంబేలెత్తుతున్న ప్రజలు

కురవి,జూలై21,ప్రభాతవార్త



వింత వ్యాది సోకిన శునకాలు మండలకేంద్రంలో స్వైర విహారం చేస్తున్నాయి. ఈ వ్యాది సోకిన కుక్కలు వెంట్రుకలు మొత్తం ఊడిపోయి తొక చిన్నగా మారి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రాత్రి సమయాల్లో భయంకరమైన అరుపులతో ప్రజలకు నిద్రలేకుండా చేస్తున్నాయి. గత మూడు,నాలుగు రోజుల నుండి విస్తారంగా కురుస్తున్న వర్షం కారణంగా కుక్కలు కొత్తనీటిని త్రాగడం వలన పిచ్చిలేసే అవకాశం ఉందని తద్వారా అవి మనుషులను కరిస్తే ఆ వింత వ్యాది మనుషులకు కూడా సోకే ప్రమాధం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి చేయిదాటక ముందే సంబందిత అధికారులు చొరవ తీసుకొని వీదికుక్కలను నివారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# గోదావరి వద్ద హెచ్చరిక ప్లెక్సీ ఏర్పాటు

కాళేశ్వరం, జూలై 21, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గత నాలుగు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు కాళేశ్వరంలోని గోదావరి ప్రాణహిత నదులు ఉదృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో కళేశ్వరం దైవ దర్శనానికి వచ్చే భక్తులు ప్రమాదాలకు గురికాకుండా ఉండడానికి ముందస్తు చర్యలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు గోదావరి వద్ద కాళేశ్వరం గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ప్రమాద హెచ్చరిక ప్లెక్సీ ఏర్పాటు చేశారు. స్నానాలు ఆచరించే భక్తులు గోదావరి ప్రవాహం ఎక్కువ ఉండటం వలన లోతుకు వెళ్లకుండా మోకాలు లోతు నీళ్లలోనే స్నానాలు ఆచరించాలని కాళేశ్వరం గ్రామ ప్రజలు చేపల వేటకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని వారు హెచ్చరించారు.

# ముప్వ విజయ బాబును మర్యాద పూర్వకంగా కలిసిన సొసైటిచైర్మన్



గార్ల, జులై21 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదలశాఖ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్‌గా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన ముప్వ విజయబాబును మండల ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పిఏసిఎస్) చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆదివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్బంగా కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, మండల నాయకులతో కలిసి ఆయనకు పుష్పగుచ్చాలు అందించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావు, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరావు, మండల నాయకులు షేక్ యాకూబ్‌పాష, భూక్య బాబులాల్, యూత్‌కాంగ్రెస్‌పార్టి అద్యక్షులు గుగులోత్ శ్రీనివాస్, పార్థ్యకిషన్, పిల్లలమర్రి వీరస్వామి, మద్దివంచ గ్రామశాఖ అద్యక్షులు నయీమ్, బాబురావు, రాము, ధరావత్ వీరన్న, రిత్విక్, తదితరులున్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అద్యక్షులు ఖర్గె జన్మదిన వేడుకలు

గార్ల, జులై21 ప్రభాతవార్త:

అఖిల భారత కాంగ్రెస్‌పార్టి జాతీయ అద్యక్షులు, రాజ్యసభ సభ్యులు సీనియర్ కాంగ్రెస్‌పార్టి నాయకులు మల్లిఖర్జున కార్గె జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్‌పార్టి ఆద్వర్యంలో మండలంలో ఘనంగా నిర్వహించారు. కార్గెయ జన్మదిన వేడుకల సందర్బంగా ఆదివారం స్థానిక మండల కాంగ్రెస్‌పార్టి కార్యాలయంలో మండల కార్యనిర్వహాణ కమిటి అద్యక్షులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో మాజిఎంపిపి, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, శ్రీశక్తి జాతీయఅవార్డు గ్రహిత శంషాద్‌బేగంలతో కలిసి జన్మదిన కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు పార్టిఓ అవకాశం, అధికారం కోసం కాకుండా దశాబ్దాల కాలంనుండి పార్టిలో ఉంటు పార్టికి సేవలందిస్తు అభివృద్ధికి పాటుపడుతున్న పరమావదిగా పేదల పెన్నిది అన్నారు. ఏకదాటిగా కురుస్తున్న తుఫాన్ వర్షంలో పేదమహిళలు, రైతుకూలీల మద్య జన్మదిన వేడుకలు జరపడం ఎంతో ఆనందంగా గర్వంగా ఉందన్నారు. భవిష్యత్‌లో ఆయురారోగ్యాలను కల్పించి మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజాసేవ, పార్టికి సేవలు చేసేందుకు అవకాశం కల్పించాలని భగవంతుడిని కోరారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు జర్పుల పృధ్వీరాజ్, భూక్య సుమన్, గుగులోత్ రవి, లక్ష్మీ, భూలీ, రజనీ, కమల, యూత్‌కాంగ్రెస్‌పార్టి నాయకులు, తదితరులున్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

# కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే పరామర్శ

మహబూబాబాద్,జూలై21,ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలోని జమాండ్లపల్లి శివారు చంద్రుతండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు బాలాజీ తల్లిదండ్రులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ఆదివారం వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆసుపత్రిలోని పలు వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోగులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా ఏఐసిసి అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై21,ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే జన్మదినం సందర్భంగా టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధర్యంలో కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌నాయక్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో వెనుకబడిన కుటుంబంలో జన్మించిన ఖర్గే ఉన్నత విద్యను అభ్యసించి రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి జాతీయ రాజకీయాలలో తనదైన ముద్ర వేసి సోనియాగాంధీకి నమ్మినబంటుగా ఉంటూ భారతదేశంలో తిరిగి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావడానికి ఖర్గే చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. భారత రాజకీయాలలో రాణిస్తున్న మల్లిఖార్జునఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టిసెల్ అధ్యక్షుడు బోడ రవినాయక్, పట్టణ ఓబిసి అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, రాజేందర్‌గౌడ్, కొత్త యుగందర్‌రెడ్డి, తేజావత్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం ఎస్సైగా తిరుపతి

బయ్యారం,జూలై21,ప్రభాతవార్త



బయ్యారం మండలకేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్‌కు డోర్నకల్ ఎస్సైగా విధులు నిర్వహిస్తూ బదిలీపై బయ్యారం పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఎస్సై కె.తిరుపతి ఆదివారం బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై ఉపేందర్ పెద్దవంగర పిఎస్‌కు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించే ముందు జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గార్ల-బయ్యారం సిఐ రవికుమార్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలు రాజకీయ శాంతిభద్రతల పట్ల సహాయ సహకారాలు అందించాలనికోరారు. శాంతిభద్రతల విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదని గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్పా ఎవరు రోడ్డుమీదకు రావొద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు డయల్ చేయాలన్నారు.

# ఛలో హైద్రాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

కురవి,జూలై21,ప్రభాతవార్త



హైద్రాబాద్‌లోని కెబిఆర్ పార్కులో ఈ నెల 26,27, 28 తేదీలలో జరిగే ఫొటోట్రేడ్ ఎక్స్ పో సంబందించిన పోస్టర్ ను ఆదివారం మండల ఫొటోగ్రాఫర్లు ఆవిష్కరించారు. హైద్రాబాద్‌లో జరిగే ఫొటోఎక్స్‌పోకు మండలం నుండి ఫొటోగ్రాఫర్లు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు కుంట యాదగిరి, రమేష్, నాగరాజు, కృష్ణారావు, సైదులు, మైపాల్, శంకర్, శరత్, శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

"దాశరథి" పురిటిగడ్డ చిన్నగూడరులో

# నేడు శతజయంతి ఉత్సవాలు

**-నా తెలంగాణ కోటి రతనాల వీణ అని**

**-ఎలుగెత్తి చాటిన మహానుభావుడు దాశరథి**





చిన్నగూడూరు,జూలై21,ప్రభాతవార్త

నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ కలంతో కలకలం సృష్టించిన తెలంగాణ పోరాట యోధుడు ప్రముఖ కవి డాక్టర్ దాశరధి కృష్ణమాచార్యులు పుట్టిన గడ్డ చిన్నగూడూరు మరోమారు దాశరధిని స్మరించుకుంటుంది. సాహితి బిడ్డ దాశరధిని సజీవంగా కాకుండా తన విగ్రహాన్ని చిన్నగూడూరు గ్రామస్థులు 30నవంబర్2008న తెలంగాన యుద్దనౌక గద్దర్ చేతుల మీదుగా దాశరధి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నారు.

**చిన్నగూడూరు గ్రామ నేపద్యం**

మానుకోట పాత తాలూకలోని మరిపెడ మండలంలో సుమారు 200సంవత్స రాల పూర్వం ఆవిర్భవించిన ఒ పల్లె చిన్నగూడూరు. 1904లో భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న దాశరధి లక్ష్మీనర్సి ంహచార్యులు-బుచ్చమ్మ దంపతులకు ఆరవ సంతానంగా దాశరధి వెంకటాచార్యులు జన్మించారు. కన్నతల్లి బుచ్చమ్మ భద్రాచలం నుండి పుట్టినిల్లు అయిన చిన్నగూడూరు గ్రామానికి చేరింది. యుక్తవయసులో వెంకటాచార్యులు చిన్నగూడూరు గ్రామానికి చెందిన వెంకటమ్మను వివాహం చేసుకున్నాడు. వారికి ముగ్గురు సంతానం ఒక అమ్మాయి, ఇద్దరు అబ్బాయిలు జన్మించారు. ఆ ఇద్దరే దాశరధి సొదరులు దాశరధి రంగాచార్యులు, దాశరధి కృష్ణమాచార్యులు.

**దాశరధి జననం,విద్యాభ్యాసం :**

దాశరది కృష్ణమాచార్యులు 22జూలై1925న వెంకటాచార్యులు -వెంకటమ్మలకు జన్మించాడు. రామాలయం పక్కనే వీరి నివాస స్థలం. బాల్య విద్యభ్యాసం 4వ తరగతి వరకు చిన్నగూడూరు గ్రామంలోనే చదువుకున్నాడు. నాడు దొరల నిరంకుశ విధానాలు, ఆగడాలను సహించని వీరి కుటుంబం గార్ల గ్రామానికి అక్కడి నుండి ఖమ్మం జిల్లాకు తరలివెళ్లారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఆంగ్ల సాహిత్యం బి.ఏ పట్టా పొందాడు. తర్వాత ఉపాద్యాయునిగా, పంచాయతీ ఇన్‌స్పెక్టర్‌గా ఆకాశవాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేశారు.

**నిజాంకు వ్యతిరేకంగా దాశరధి పోరాటం**

నాడు తెలంగాణ ప్రాంతంలోని మానుకోటలో భూస్వామ్య వ్యవస్థ వెట్టిచాకిరి, నిజాం దమనానికి వ్యతిరేకంగా మానుకోట, ఖమ్మం, ఇల్లందు తాలూకాలో ఉద్యమాలు నడిపారు. 1946లో చిన్నగూడూరు గ్రామంలో దాశరధి జైలకు వెళ్లాడు. చిన్న అవకాశంతో తప్పించుకున్నాడు. మరల పోలీసులకు దొరుకడంతో వరంగల్ జైలు నుండి 1947లో నిజామబాద్ సెంట్రల్ జైలుకు దాశరధిని తరలించారు. ఆ సమయంలో జైలు గొడలపై దాశరధి నిజాంకు వ్యతిరేకంగా బొగ్గుతో అనేక కవితలు రాశాడు.

**దాశరధి రచనా సాహిత్యం**

దాశరధికి బాల్యం నుండి సాహిత్యం మీద మక్కువ. దాశరధి అగ్నిధార, రుద్రవీణ, తిమిరంతో సమరం అను రచనలు, గాలిబు గీతాలు బాలల గేయాలు రచించాడు. 1967లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి బహుమతి ఇతన్ని వరించింది. దాశరధికి ఆంధ్ర విశ్వ విద్యాలయం కళాప్రపూర్ణ బిరుదును గౌరవంగా ఇచ్చింది. 1961లో ఇద్దరు మిత్రులు సినిమాలో పాటలు రాయడంతో సినిమా ప్రపంచానికి పరిచయడం అయ్యారు. దాశరధి ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా 1977నుండి 1983 వరకు పనిచేశారు.నాడు ఉమ్మడి వరంగల్,నేడు మానుకోట జిల్లాలో ఎక్కడో మారుమూలన ఉన్న చిన్నగూడురును దాశరధి రచనల ద్వార ప్రపంచానికి చాటిచెప్పిన ఆయన విగ్రహాన్ని నేడు ఆయన స్వగ్రామం నేడు మండల కేంద్రంలో చిన్నగూడురులో ఆవిష్కరించడం గర్వించతగ్గ విషయం.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

చిట్యాల, జూలై 21, ప్రభాతవార్త



మండల కేంద్ర శివారు వెంకట్రావు పల్లి(సి)కి చెందిన మట్టేవాడ పూలక్క అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. మృతు రాలి కుటుం బాన్ని ఆదుకునేందుకు అంబేద్కర్ అభివృద్ధి కమిటి ముందుకు వచ్చింది. ఈ మేరకు ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను అంబేద్కర్ గ్రామ అభివృద్ది కమిటీ అధ్యక్షుడు పుల్ల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పరమార్శించి, 50 కిలోల బియ్యం, రూ. నాలుగు వేల నగదును అందించారు. పుల్ల సుమన్, అశోక్, పుల్యాల సురేష్, శ్రీనివాస్, మాసు పవన్, ప్రభు, దబ్బేట భద్రయ్య, పుల్యాల నగేష్, పుల్ల అశోక్ గిన్నారపు కుమార్, రాజ్‌కుమార్, సన్నీ, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూలు చేసిన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త- బాలసముద్రం:



హన్మకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకొని వరంగల్ భద్రకాళి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేని సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెయ్యి స్థంబాలు గుడి రుద్రేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. జన్మదినం సందర్భంగా మహానగరంలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు రేయిన్‌కోట్‌లను పంపిణి చేశారు. పోలీస్ ఉన్నతాధికారులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పారిశుద్ధ్యం అవస్థలు

**-పేరుకుపోతున్న చెత్తకుప్పలు**

**-చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు**

పరకాల- ప్రభాతవార్త:

పరకాల పట్టణంలో పేరుకుపోతున్న చెత్త కుప్పలపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని కాలనీ వాసులు, ప్రజలు పాదాచారులు ఆగ్రహం వెలిబుచ్చుతున్నారు. మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో చెత్తకుప్పలుగా పేరుకుపోయి దుర్గంధం వెలువడుతుండటంతో కాలనీవాసులు, పాదరాచారులు ముక్కు మూసుకొని పోతున్నారు. అసలే వర్షాకాలం పేరుకుపోతున్న ముక్కు మూసుకొని పోతున్నారు. అసలే వర్షాకాలం పేరుకుపోతున్న చెత్త, కంపు, దుర్వాసనలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు దోమల బెడదతో అనేక రోగాల భారిన పడుతున్నారు. ప్రతి రోజు పారిశ్య్ర నిర్వహణ చూడవలసిన అధికారులు కనుచూపు మేరలో కానరవడం లేదని ప్రజలు అంటున్నారు. కేవలం ప్రధాన రోడ్లపై చెత్తను తొలగించి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. పట్టణ పరిధిలో ఇండ్లు, వీదుల్లో చెత్త పేరుకుపోతున్న రోజులు గుడుస్తున్న వాటిని తీసి చెత్త వాహనాలు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెత్తను తొలగించాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా తీరు మారకపోవడం, చెత్తబండి రాకపోవడంతో విసిగిన ప్రజలు స్వతహాగానే చెత్తను తీసుకెళ్లి పడవేస్తున్నారు. చెత్తను తొలగించండి మహాప్రభువు అని వేడుకుంటున్నా అధికారులు, పాలకులు వినివిన్నట్లు వ్యవమరిస్తున్నారు. మున్సిపల్ అధికారులు, పాలకులు వెంటనే స్పందించి ఏరుకుపోయిన చెత్త కుప్పలను వెంటనే తొలగించాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.



# తొర్రూరు వార్త

## ఎస్సైగా రమేష్‌బాబు బాద్యతల స్వీకరణ

నెల్లికుదురు,జూలై 21, ప్రభాతవార్త



మండలానికి నూతన ఎస్సైగా చిర్ర రమేష్‌బాబు బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.....2014 ఎస్సై బ్యాచ్‌కు చెందిన తాను 2016 నుండి 18వరకు మొదటి పోస్టింగ్ సిరోల్ ఎస్సైగా, 2018 నుండి 2019 వరకు మహబాద్ టౌన్ ఎస్సైగా, 2019 నుండి 2021 వరకు మహాబాద్ రూరల్ ఎస్సైగా, కేసముద్రం ఎస్సైగా 2021 నుండి2024 వరకు, 2024సంవత్సరంలో 4నెలలు జిల్లా ఎస్పీ కార్యాలయంలో విఆర్‌గా విధులు నిర్వహించి నెల్లికుదురు మండల ఎస్సైగా బాద్యతలు తీసుకున్నట్లు తెలిపారు. మండల ప్రజలు శాంతిభద్రతల్లో సమకు సహకరించాలని సూచించారు. చట్టవ్యతిరేఖ కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు.

## పేకాట స్థావరాలపై దాడి నగతు పట్టివేత : ఎస్సైరమేష్ బాబు

నెల్లికుదురు,జూలై 21, ప్రభాతవార్త



మండల నూతన ఎస్సైగా బాద్యతలు స్వీకరించిన తొలిరోజే చట్టవ్యతిరేఖ కార్యక్రమాలపై నిఘా పెట్టామని, విశ్వసనీయ సమాచారం మేరకు పేకాల స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మండలంలోని కాచికల్ శివారు ఇటుక బట్టీల వద్ద డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు ఆదివారం తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడులు నిర్వహించగా చల్ల ముత్యాలు, చల్ల వెంకన్న, చల్ల సురేష్, బత్తుల కృష్ణ, గుంజే శ్రీను, తుర్క శ్రీను, బుజ్జిబాబు వద్ద నుండి రూ.17వేల 7వందలు నగదు, 2 బైక్‌లు, 1 కారుతో పాటు 51 పేకలను సీజ్‌చేసి కేసునమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నూతన ఎస్సై రమేష్‌బాబుకు సన్మానం : మాలమహానాడు

నెల్లికుదురు, జూలై 21, ప్రభాతవార్త



మండలానికి నూతన ఎస్సై ఆదివారం బాద్యతలు స్వీకరించిన ఎస్సై సిఎచ్ రమేష్ బాబును మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద బాస్కర్ ఆధ్వర్యంలో మర్యాధ పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని అందచేసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు మండల అధ్యక్షులు కారేం ప్రశాంత్. అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ, హ్యూమన్‌రైట్సు మండల ప్రధాన కార్యదర్శి మందుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నివాళ్లర్పించిన డిప్యూటి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే

పరకాల, జులై 21, ప్రభాతవార్త



పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండి సారంగపాణి తండ్రి బండి సారయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, పరకాల మాజీ శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డిలు పూలమాల వేసి నివాళ్లర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కుంకుమేశ్వరస్వామి దేవాలయ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీచైర్మన్ సాంబారి సమ్మారావు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిదులు, బిఆఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ముసురు వాన

## -కుంట్లా మారిన పంట పొలాలు
## -పత్తాలేని ప్రభుత్వ యంత్రాంగం





**పరకాల, జులై 21, ప్రభాతవార్త**

ముసురు వర్షాం వీడడం లేదు. గత నాలుగు రోజులుగా ఏకదాటిగా మురుసు వర్షం కమ్మేస్తున్నది. ఎడతెరిపి లేకుండా రాత్రింబవళ్లు... జల్లులు పడుతూనే ఉన్నాయి. గతంలో ఎప్పుడు లేని విధంగా ఇలా ఏకదాటిగా ముసురు వర్షం నాలుగు రోజులు పడటం ఇదే ప్రథమం. ముసురు వానకు జనజీవన వ్యస్థ అస్తవ్యస్తమైంది. అన్ని రంగాలపై దాని ప్రభావం పడింది. వ్యవసాయంతో పాటు వ్యాపార, విద్య, తదితర అన్ని రంగాలన్నీ కుదేలయ్యాయి. ముఖ్యంగా పరకాల డివిజన్‌లో దాదాపు గత నాలుగు రోజులుగా మురుసు వర్షం పడుతూనే ఉన్నది. అప్పుడప్పుడూ అక్కడక్కడ అరగంట పాటు జోరు వాన కురుస్తున్నది. ఈ ముసురు వర్సం దాటికి సాగుబడి అసలు ముందుకు సాగడం లేదు. పంట పొలాలు ఇప్పటికే 50 శాతం మేర విత్తనాలు విత్తగా మిగతా 50 శాతం దక్కులు అలాగే ఉన్నాయి. వర్షం ఎడతెరిస్తే... విత్తనాలు విత్తుదామనుకుంటే ఆ అవకాశం లేకుండా పోయింది. విత్తిన మొలకలు వర్షాల దాటికి ఎర్రబారి మురిగిపోతున్నాయి. పత్తి, మొక క్కజొన్న, మిరప తదితర ప ంటలకు నష్టం వాటి ల్లు తున్నది. క్యారెట్, బీట్‌ం ూట్ పంటలు ఇప్పటికే ప ూర్తిగా నాశనమవడం జ రిగింది. దీంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. మరి ముఖ్యంగా శాయంపేట, ఆత్మక ూరు మండలాల్లో పంటల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. పంట పొలాల్లో నీరు నిలిస్తే తొలగించి వర్షపు నీరు బయటకు వెళ్లే విధంగా చూసుకోవాలని వ్యవసాయాధికారులు సూచి స్తున్నారు.



### -కుంటల్లా మారిన పంట పొలాలు....

ముసురు వాన దాటికి పంట పొలాలన్ని చిన్నపాటి కుంటల్లా మారాయి. పంట పొలాల్లోంచి నీరు బయటకి వెళ్లే మార్గం లేక పొలాల్లోనే నీరు నిలిచిపోయింది. దీంతో మొలకెత్తిన మొలకలు సైతం పూర్తిగా నాశనమయ్యే పరిస్థితి నెలకొంది. బుధవారం సాయంత్రం వరకు 5.6 మి.మీటర్ల వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు వెల్లడించారు.

### -పొంగిపోర్లుతున్న వాగులు, వంకలు...

ముసురు వానకు తోడు అప్పుడప్పుడు ఏకదాటిన కురిసిన వర్షంతో కుంటలు వాగులు, వంకల్లోకి నీరు వచ్చి చేరుతున్నది. ముఖ్యంగా ఎగువన ఆత్మకూరు శాయంపేట ప్రాంతంలో కురుస్తున్న వర్షంతో చలివాగుకు వరద నీరు వస్తున్నది వాగు ఉదృతంగా ప్రవహిస్తున్నది.

### -పత్తాలేని ప్రభుత్వ యంత్రాంగం....

భారీ వర్షల వల్ల ప్రజలు, రైతాంగం ఇబ్బంది పడకూడదని వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని ఇప్పటికే ఆదేశించింది. అయితే ఇక్కడి అధికారులు ఉలుకు, పలుకు లేకుండా వ్యవహరిస్తున్నారు. ఎలాంటి పంట నష్టం అంచనాలు వేయడం లేదు. రైతులను అప్రమత్తం చేసిన దాఖలాలు లేవు. తహసీల్దార్ ఆర్డీవో కార్యాలయంలో అందుబాటులో ఉండాలని అవసరమైతే ఇక్కడే రాత్రి బసచేయాలని, ప్రభుత్వ ఆదేశాలిచ్చింది. కానీ వీరు ప్రభుత్వ ఆదేశాలను పెడచెవిన పెడుతున్నారు. కిందిస్థాయి సిబ్బందిని కార్యాలయాల్లో కూర్చోబెడుతున్నారు.

# ప్రజలు ఇంటి నుండి బయటకు రావొద్దు

## -మున్సిపల్ చైర్మన్ సోద అనిత రామకృష్ణ

**పరకాల, జులై 21, ప్రభాతవార్త**

గత నాలుగు రోజులుగా కుండపోతగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఎలాంటి ప్రమాదాలకు లోను కాకుండా ఎట్టి పరిస్థితుల్లో ఇంటి నుండి బయటకు రావొద్దని మున్సిపల్ చైర్మన్ సోద అనిత రామకృష్ణ కోరారు. ఆదివారం పట్టణంలో దామెర చెరువు నాలా ముంపు ప్రాంతాలను కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజలను ప్రమాదాల నుండి ప్రజలను రక్షించేందుకు గాను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అత్యవసర సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అత్యవసంర అయితే తప్పా బయటకు రావద్దని కోరారు. కురుస్తున్న వర్షాలకు చెరువులు, వాగులు, చెక్‌డ్యాంలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని వాటిని చూసేందుకు ఎవరు వెళ్లవద్దని సూచించారు. ఎవరైనా పురాతన ఇండ్లలో నివసిస్తే వాటి నుండి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరారు. షెల్టర్ లేని వారు అత్యవసర కేంద్రానికి కాల్ చేస్తే వారికి తాత్కాలికంగా బస ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా చిన్నపిల్లలు నీటి ప్రమాదాలు ఉన్న చోటుకి వెళ్లకుండా పెద్దలు జాగ్రత్తలు వహించాలన్నారు. వర్షం కురుస్తున్నందుకు విద్యుత్ పోల్స్ పూర్తిగా తడిసి వాటి నుండి విద్యుత్ సరఫరా అయ్యి ప్రమాదాలు వాటిల్లే అవకాశాలున్నాయని పోల్స్‌ని ఎవరు తాక వద్దని కోరారు. అత్యవసరం అయితే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రానికి కాల్ చేయాలని కోరారు. ప్రజలను రక్షించేందుకు కావలసిన ఏర్పాట్లను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు బెజ్జంకి పూర్ణచారి, మడికొండ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు బెజ్జంకి పూర్ణచారి, మడికొండ సంపత్‌కుమార్, ఒంటేరు సారయ్య, నల్లెల జ్యోతి, అనిల్, అడప రామన్న, పసుల లావణ్య, రమేష్, శనిగరపు రజిని, నవీన్, పంచగిరి జయమ్మ, హరిప్రసాద్, బండి రాణి, సదానందంగౌడ్, ఏకు రాజు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## భూ తగాదా విషయంలో వ్యక్తిపై దాడి

**చెన్నారావుపేట, జులై 21, ప్రభాతవార్త**



భూ తగాదా విషయంలో పాత కక్షలను మనుస్సులో పెట్టుకొని ఓ వ్యక్తిపై నలుగురు కలిసి దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన చెన్నారావుపేట మండలంలోని బోజెంర్వ గ్రామంలో ఆదివారం జరిగింది. స్థాకులు తెలిపిన వివరాల ప్రకారం బోజెర్వు గ్రామానికి చెందిన మద్య బోయిన యాదగిరి, రమేష్‌కు భూమి విషయంలో తగాదా జరగగా స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వచ్చి విచారణ జరిపిన అనంతరం రమేష్‌తో పాటు చేరారు. శ్రీను, అవోక్ అనే నలుగురు వ్యక్తులు యాదగిరిపై కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు తెలిపారు. కాగా బాధితుడు యాదగిరి తనపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తనకు న్యాయం చేయాలని చెన్నారావుపేట పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## పాతగోడ కూలి మహిళ మృతి

**జనగామ టౌన్, జూలై 21 ప్రభాతవార్త :**



పాత గోడకూలి మహిళ మృ తిచెందిన సంఘటన జనగామ మం డలం వడ్లకొండ గ్రామంలో నెలకొంది. సంఘటనకు సంబంధించి జనగామ ఎ ాలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జనగామ మండలం వ డ్లకొండ గ్రామంలో గుండెపాల్ అనే వ్యక్తి ఇంట్లో కూలీలు గుండె రమ (38) సంపంగి సాలయ్య లు పౌల్ ఇంటి పాతగోడ పక్కన కొత్తగోడ నిర్మాణంకోసం పునాది తీస్తుండగా పాతగోడ పనిచేస్తున్న వీరిపై కూలడంతో రమకు తీవ్రగాయాలు కాగా వెంటనే జనగామ జిల్లాకేంద్రంలోని సాయికృష్ణ నర్సి ంగ్‌హోంకు తరలించి చికిత్స అందించారు. కాగా, పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందింది. ఈసంఘటనపై గుండె రమ భర్త మల్లేశ్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కరెంటుషాక్‌తో ఆవు మృతి

**పాలకుర్తి, జూలై 21 ప్రభాతవార్త :**



పాలకుర్తి మండలం విస్నూరు గ్రామంలో విద్యుత్‌స్తంభానికి తగిలి రైతు పెద్దజోగు యాదగిరికి చెందిన రూ.60వేల విలువైన ఆవు మృతిచెందిన సంఘటన ఆదివారం నెలకొంది. ఈసందర్భంగా బాధిత రైతు యాదగిరి ప్రభుత్వం ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని కోరారు. గతంలో కూడా కరెంటుషాక్‌కు గురై విస్నూరులో దుక్కిటెద్దు మృతిచెందిన విషయం తెలిసిందేనని విద్యుత్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్‌ఐగా భాధ్యతలు చేపట్టిన మురళీధర్‌రాజు

**కేసముద్రం, జూలై 21, ప్రభాతవార్త**



కేసముద్రం నూతన ఎస్‌ఐగా మురళీధర్‌రాజు ఆదివారం భాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ ఎస్‌ఐగా పని చేసిన వంశీధర్ మహబూబాబాద్ ఎస్పీ కార్యాలయానికి బదిలీపై వెళ్లిన క్రమంలో ఆయన స్థానంలో మురళీధర్‌రాజు బదిలీపై వచ్చారు. కాగా ఆదివారం భాధ్యతలు చేపట్టిన అనంతరం మురళీధర్‌రాజు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవన్నారు. స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి



జిల్లాలో గత వారం రోజులుగా నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. గ్రామాలు, మున్సిపాలిటీలో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు తక్షణమే పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించి క్లోరినేషన్ చర్యలు చేపట్టాలన్నారు. డిపిఓ, ఎంపిడివోలు, ఎంపీవోలు, మున్సిపల్ కమిషనర్ పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించి అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. తహసీల్దార్లు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధి కారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు చెరువులు పరిశీలించాలి. గ్రామ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఐకేపీ సీసీలు క్షేత్రస్థాయిలో గ్రామాలను సంద ర్శించి జ్వరాలు, డెంగ్యూ, ఇతర కేసులను గుర్తించి తక్షణమే జగ్రత్తలు తీసుకొని వైద్య సేవలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సిఫారసు చేయాలన్నారు. నీటిపారుదల శాఖ సిబ్బంది ఏఈలు వారి వారి పరిధిలోని చెరువులను తనిఖీ చేయాలి. సందర్శించిన ఫోటోలను సమర్పించాలని, ఏదైనా అత్యవసర మరమ్మతులు అవసరమైతే వెంటనే చేపట్టి పూర్తి చేయాలి. ఈఈల ద్వారా నివేదికలను సమర్పించాలి. గోదావరి వరద మట్టం పెరుగుతోందని, అందుకే మేడిగడ్డ ఈఈ వరద ప్రభావితమయ్యే గ్రామాలు, రహదారుల గుర్తించాలి. సమాచారం ప్రజలకు చేరవేయాలి. ఆ ప్రాంతంలో రవాణా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ముంపు ప్రాంతాల ప్రజలు ఎగువ సురక్షిత ప్రదేశానికి తరలించాలి. వైద్య శాఖ పని చాలా ముఖ్యమని జిల్లా వైధ్యాదికారి, సిబ్బంది మరియు ఇతర ప్రోగ్రామ్ వైద్యులు గ్రామాలను సందర్శించి గ్రామ స్థాయిలో ఆసుపత్రులకు తరలించాలి. జ్వరాలు మరియు డెంగ్యూ కేసులను గుర్తించి వైద్య సేవలు అందించాలి. వర్షాలు మరియు పారిశుధ్యం, ఆరోగ్య సమస్యల పరంగా రానున్న 3 రోజులు మరింత క్లిష్టమైనవి. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి తేవాలని ఆదేశించారు.

# భారీవర్షాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

**- కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లాలో రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా సూచించారు. జిల్లాలో అధిక వర్షపాతం నమోదు కాకపోయినా ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్‌రూం నెంబర్ 9052308621 ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో భారీవర్షాలు పడే అవకాశం ఉన్నందున వరదల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువుకట్టలు కుంటలు తెగిపోకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే నిండిన చెరువులపై నీటి పారుదల శాఖ, రెవెన్యూశాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. వరదలతో వాగులు, వంకలు పొర్లుతుండడం, లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం వంటివి ప్రభుత్వం దృష్టికి తీసుకరావాలన్నారు. ఆయా ప్రాంతాలలో సిబ్బందికి విధులు కేటాయిస్తు ప్రజలను అటువైపు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలుజరిగే అవకాశం ఉన్న ప్రనతీ ప్రాంతంపై అది .కారులు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు వరదలపై అవగాహన కల్పించా లన్నారు. అవసరమైన చోట హెచ్చరికలు జారీ చేయాల న్నారు. వాతా వరణ శాఖ అది .కారులు జారీచేసేహెచ్చరికలను పాటిస్తూ ఎప్పటికప్పుడు అది కారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండా లన్నారు. భారీ వర్షాల కారణంగా కూలిపోయే అవకాశం ఉన్న శిథిలావస్థకు చేరిన ఇండ్లను గుర్తించి వాటిని ఖాళీ చేసే విధంగా హెచ్చరికలు జారీచేయాలన్నారు. ప్రజలను అప్రమత్తం చేయాలని అధి కారులను ఆదే శించారు. వర్షాల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అవసరమైన పరిసరాల పరిశుభ్రత శానిటేషన్ సమస్యలు తలెత్తకుండా తాగునీరు, కలుషితం కాకుండా అధికారులు క్రమం తప్పకుండా పర్య వేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



# అలర్ట్

మొదటి పేజి తరువాయి

ప్రాంతాలు జలమయమయ్యి ప్రాణనష్టం జరిగింది. అటువంటి ఘటనలు మళ్లీ పునరావృత్తం కాకుండా ఉండేందుకు మంత్రి సీతక్క ముందు జాగ్రత్తగా జిల్లా అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా పునరావాస కేంద్రాల ఏర్పాటు చేసి వరద ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తం చేసి పునరావాస కేంద్రాలకు తరలించే కార్యక్రమాన్ని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేశారు. ములుగు మండలంలోని జాకారం గుట్ట దేవాలయం మధ్యలో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను జోరువానలో మంత్రి సీతక్క పర్యవేక్షించారు. అక్కడ వరద ఉధృతిని పరిశీలించిన మంత్రి సీతక్క మాట్లాడుతూ గత 3రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని



జాతీయ రహదారిపై నిర్మిస్తున్న బిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలకు రవాణా సౌక ర్యాలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ములుగు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ఉన్నందున ప్రజలు అవసరం ఉంటే తప్ప బయటకు ఎవ్వరూ రావద్దని ముఖ్యంగా వాగులు వంకలు



పొంగిపోర్లుతున్నాయని ఎవ్వరూ కూడా చేపలవేటకు వెళ్లవద్దని అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం అప్ర మత్తమైన లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని జిల్లా అధికారులు ఎప్పటి కప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి సీతక్క సూచించారు.



## అలుగు వాగును పరిశీలించిన అదనపు కలెక్టర్

కాటారం, జూలై 21, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని అలుగువాగును జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ బాబులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా లోలెవల్ కాజ్వేలపై నుండి భారీగా వదర నీరు ప్రవహిస్తుందని అన్నారు. కావున ప్రయా ణికులు, సమీపంలో ఉన్న గ్రామ ప్రజలు దాటేందుకు ప్రయత్నం చేయ వద్దని సూచించారు. అత్యవసర పరిస్థితి ఏర్పడితే సంబంధిత అధి కారులను సంప్రదించాలని తెలిపారు. వారితో పాటు మండల పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి బేరెల్లి కరుణాకర్, సిబ్బంది ఉన్నారు.

## తుఫాన్ తీవ్రతపై అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన...

**-మానేరు పరివాహక ప్రాంతం పరిశీలన...**

**-అప్రమత్తంగా ఉండాలని అధికారుల ఆదేశం**

మల్హార్‌రావు, జూలై 21, ప్రభాతవార్త



మండల వ్యాప్తంగా అల్పపీడన ద్రోని ప్రభావంతో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం నేపథ్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కే.వెంకటేశ్వర్లు ఆదివారం మండల వ్యాప్తంగా క్షేత్రస్తాయిలో పర్యటించి, మానేరు ఉధృతి మరియు వివిధ వాగుల, చెరువుల ప్రస్తుత నీటిమట్టాలపై అధికారులతో కలిసి పరిశీలించారు. మానేరు పరివాహక ప్రాంతమైన తాడిచర్ల, మల్లారం, పీవీ నగర్, వల్లెంకుంట గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, క్రమంగా మానేరు ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలకు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లకూడదని ప్రజలకు సూచించారు. అదేవిధంగా పెద్దతూండ్ల ఊర చెరువును, మల్లారం ఆరే వాగు, కొయ్యూరు బొగ్గుల వాగు, వల్లెంకుంట ఊర చెరువులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో గ్రామ, మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెరువులలో, వాగులలో నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని గ్రామాలలో శానిటేషన్ పనులు నిర్వహించి వైరల్ ఫీవర్ రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ పర్యటనలో మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్యాంసుందర్, ఎంపీఓ విక్రమ్ కుమార్, ఇరిగేషన్ ఇఇ రంజిత్ మరియు వివిధ గ్రామల పంచాయతీ కార్యదర్శులు మల్లికార్జున్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా, మండలాల ప్రజావాణి రద్దు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

నిరంతరాయ వర్షాలు వల్ల జల్లాలోని గోదావరి, చెరువులు, వాగులు పొంగి పొర్లుతున్నందున అధికారులు అత్యవసర విధుల్లో నిమగ్నమై ఉన్నందున నేడు సోమవారం జిల్లా, మండల స్థాయిలో జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కలికంగా రద్దు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి నేడు సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి రావొద్దని ఆయన సూచించారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు వారిని నిర్దిష్ట మండలాల్లోనే ఉండి మండల స్థాయిలో వివిధ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.